www.peoplesnews.in

# హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 32 మంగళవారం, జూన్ 16, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## తెలంగాణ ఉద్యమం నాలో స్ఫూర్తి నింపింది

- జనసేన అధినేత పవన్ కల్యాణ్

ఢిల్లీ ,జూన్ 15 : తెలంగాణ ఉద్యమం తనలో స్ఫూర్తినింపిందని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ యువత బలిదానాలు తనను కదిలించాయని వెల్లడించారు. జనసేన ఆధ్వర్యంలో జాతీయ సమగ్రత కోసం సేన ప్రస్థానం పేరిట ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ నేల కోసం జనసేన తన వంతు కృషి చేస్తుందని అన్నారు.తెలంగాణ ఆవిర్భావం రోజున జనసేన ఆధ్వర్యంలో సమావేశానికి అనుమతి కోరగా మిగతా2లో...

# హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించిన కేంద్రమంత్రి

● కెసిఆర్ కనుసన్నల్లో పనిచేస్తున్న గంగాపురం ● ఎన్‌వోసి ఇప్పించడంలో కూడా విఫషలం ● ఎల్ అండ్ టికి రుణ బదలాయంపును అడ్డుకున్న పెద్దమనిషి ● అభివృద్ధి జరిగితే పుట్టగతులు ఉండవనే భయంలో బిజెపి ● మోడీ హామీల అమలుపై చెప్పండి...నేను రాజీనామాకు సిద్ధం ● మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి లక్ష్యంగా సిఎం రేవంత్ విమర్శలు




**హైదరాబాద్,జూన్ 15 :** మెట్రో విస్తరణను బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగేచోట బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే ఉన్నారని తెలిపారు. సమస్యలపై మాట్లాడదామంటే కేంద్రమంతి కిషన్‌రెడ్డి సమయం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సోమవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. లోన్ బదిలీ కాకుండా కిషన్‌రెడ్డి వల్లే మెట్రో విస్తరణ ఆగిందని ఆరోపించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని సూచించారు. అంతా తామే భరిస్తామని.. మిగతా2లో...



## డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం

తెలంగాణ వరి ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్
రైతులు వాటినే పండించేలా దిశా నిర్దేశం
మిల్లర్లు కొనుగోలు చేసే రకాలను పండిస్తే మేలు
ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
కేబినేట్ సబ్‌కమిటీలో డిప్యూటి సిఎం భట్టి సూచనలు

**హైదరాబాద్,జూన్ 15 :** రాష్ట్రంలో 8 మేలురకం వరి వంగడాల సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విదేశాల్లో తెలంగాణ బియ్యానికి బాగా డిమాండ్ ఉందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలికే అవకాశం ఉందని వెల్లడించారు. తెలంగాణ సోనామసూరి సహా ఎగుమతులకు అనుకూలమైన వరి రకాలపై రైతన్నలు దృష్టిపెట్టాలని సూచించారు. ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

మిగతా2లో...



## తెలంగాణలో 18 నుంచి భారీ వర్షాలు

అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి

**హైదరాబాద్,జూన్ 15 :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 18వ తేదీ నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

మిగతా2లో...

## తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

– రాజ్‌భవన్ స్కూల్‌లో ప్రారంభించిన మంత్రి పొన్నం




2లో

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం

- ● కొన్ని విభాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లలేక పోయాయి
- ● అన్ని శాఖలు చేపట్టిన కార్యక్రమాలకు ప్రచారం కల్పించాలి
- ● గ్రామాల్లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- ● మీడియా, డిజిటల్ మీడియా ద్వారా చేసిన పనులకు ప్రాచుర్యం
- ● క్షేత్రస్థాయిలో వెళ్లని అధికారులపై చర్యలు తప్పవు
- ● ప్రగతి ప్రణాళికపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,జూన్ 15 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలను కొన్ని విభాగాలు ఆశించినంతగా చెప్పుకోలేక పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని శాఖలు తాము చేపట్టిన కార్యక్రమాలకు తగినంత ప్రచారం కల్పించాలని సూచించారు. సంబంధిత ఉన్నతాధి కారులు ఆ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా, డిజిటల్ మీడియా ద్వారా మిగతా2లో...

# పవన్ కళ్యాణ్‌ను ఆడిస్తున్న బిజెపి

- బిజెపి కుట్రలో పావుగా మారిన పవన్
- ఇష్టం వచ్చినట్లు తెలంగాణపై మాట్లాడితే ఊరుకోం
- పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ హెచ్చరిక



**హైదరాబాద్,జూన్ 15 :**పవన్ కళ్యాణ్ పదే పదే తెలంగాణను కించపరిచేలా మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యల వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజకీయాల్లో విచ్చలవిడిగా మాట్లాడటానికి ఇదేమీ సినిమా కాదని మహేష్ కుమార్ గౌడ్ హితవు పలికారు. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంపై, కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలపై కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కళ్యాణ్ స్వతహాగా మాట్లాడడం లేదన్నారు. కేంద్రంలోని మోడీ, ఇతర బీజేపీ నేతలు కించపరిచేలా స్క్రిప్ట్ ఇస్తే, దాని ప్రకారం పవన్ మాట్లాడుతున్నారు. ఆయన పూర్తిగా బీజేపీ ఆడించే తోలుబొమ్మలా మారిపోయారని దుయ్యబట్టారు. తెలంగాణ ఆవిర్భావాన్ని, రాష్ట్ర విభజనను మిగతా2లో...

## సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

ఓపెన్ కాస్ట్‌లత విస్తరణతో సంస్థకు నష్టం
సింగరేణి బకాయిలు 50వేల కోట్లు చెల్లించాలి
కార్మికుల హక్కుల కోసం హెచ్‌ఎంఎస్‌తో కలసి పోరాటం
బొగ్గుబాయిబాట కార్యక్రమంలో టిఆర్ఎస్ చీఫ్ కవిత



2లో


## ఇరాన్, అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది: ట్రంప్

**హైదరాబాద్,జూన్ 15 :**పశ్చిమాసియాలో గత నాలుగు నెలలు గా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు చారిత్రా త్మక శాంతి ఒప్పందానికి వచ్చాయి. దౌత్యపరమైన చర్చల అనంతరం రెండు దేశాలు తమ శత్రుత్వాన్ని వీడి, లెబనాన్ సహా అన్ని ప్రాంతాలలో సైనిక చర్యలను శాశ్వతంగా నిలిపివేయడానికి అంగీకరించాయని పాకిస్థాన్ మిగతా2లో...



## కేరళలో నిపా వైరస్ కలకలం..

- అప్రమత్తమైన తమిళనాడు సర్కారు




**న్యూఢిల్లీ,జూన్ 15 :**పొరుగు రాష్ట్రమైన కేరళలోని కోజికోడ్ లో నిపా వైరస్ అనుమానిత కేసు నమోదు కావడంతో తమిళనాడు ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ రాష్ట్రంలోకి వ్యాపించకుండా నిరోధించేందుకు కేరళ-తమిళనాడు సరిహద్దుల్లోని నీలగిరి జిల్లా యంత్రాంగం నిఘా మిగతా2లో...

## హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించిన కేంద్రమంత్రి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌వోసి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా మెట్రోను తాము విస్తరిస్తామని కేంద్ర పెద్దలతో తాము చెప్పామని పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం జరుగుతోందని మెట్రోపై కిషన్‌రెడ్డి కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణం ఇవ్వకపోతే కనీసం ఎన్‌వోసి అయినా ఇప్పించరా? అని నిలదీశారు. నిధులు ఇప్పించి ఎన్‌వోసి ఇస్తే శాలువా కప్పి ఆయనను సన్మానిస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డిని కేసీఆర్ తిట్టినట్లు తాను తిట్టలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేంద్రమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు లొంగిపోయి కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఆయన వెనుక కేటీఆర్ ఉన్నారని ఆరోపించారు. కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి సహకరిస్తున్నారని ఆక్షేపించారు. కేటీఆర్ కుట్రలు చేస్తుంటే.. కిషన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డికి అంత తెలివిలేదని.. కేటీఆర్ చెప్పిందే చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మెట్రోలో ప్రయాణించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచిస్తున్నారని తెలిపారు. ప్రధాని సూచనలను తాము అమలు చేయాలని చూస్తుంటే.. ఆయన ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఫేజ్-1ను కేంద్రం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఫేజ్-2 నిర్మించుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతులు, నిధులు వచ్చాయని ప్రస్తావించారు. హైదరాబాద్‌కు మాత్రం అనుమతులు, నిధులు ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. విశాఖపట్నం మెట్రో నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చారని తెలిపారు. తెలంగాణపై కేంద్రానికి ఎంత వివక్ష ఉందో ఈ విషయంలో అర్థమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని విమర్శించారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అయితే, ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఆ సంస్థ ఒప్పుకోవట్లేదని వివరించారు. రూ.30వేల కోట్ల ఎల్అండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం. ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం. రేవంత్‌రెడ్డిని తేలికగా పని చేయిస్తే.. తెలంగాణలో భాజపాకి ఇబ్బందులు వస్తాయని సహచర కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. లోన్ డబ్బులు ఎల్అండ్‌టీకి ట్రాన్స్‌ఫర్ కాలేదన్నారు. ఐఆర్‌ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. తెలంగాణ నుంచి కేంద్ర క్యాబినెట్‌లో ఉన్న కిషన్‌రెడ్డికి నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ కలిసి ఆయన మెట్రో ఫేజ్-2ను అడ్డుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోలకు అనుమతులిచ్చి హైదరాబాద్‌కు ఆపారు. తెలంగాణపై కేంద్రం వివక్ష కొనసాగిస్తోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం వద్దే మెట్రో ఫేజ్-2 ఆగింది. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్‌ను కేంద్రం ప్రకటించింది. అది ఇంకా సాకారం కాలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చి నెరవేర్చలేదు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని అన్నారు. అన్నింటికీ బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే.. మేమూ చేస్తాం అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఎగుమతి రకాల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీకి వ్యవసాయ నిపుణుల కీలక సూచనలు చేశారని తెలిపారు. ఆ 8 రకాల వంగడాలతోనే రైతులకు లాభాలు వస్తాయని వివరించారు. మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఆదరణ ఉన్న బియ్యం ఉత్పత్తిని పెంచాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచే పంటల సాగును ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులకు చైతన్య సదస్సులు నిర్వహించాలని సూచించారు. రైతులకు మార్కెట్ ఆధారిత పంటల సాగుపై మార్గనిర్దేశర చేయాలని నిర్ణయించామని అన్నారు. డిమాండ్ లేని వరి రకాల సాగును క్రమంగా తగ్గించాలని చెప్పారు. వినియోగదారులు, మిల్లర్లు కోరుకునే వరి రకాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎగుమతులకు అనుకూలమైన నిర్దిష్ట వరి రకాల సాగు విస్తరణపై దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క మార్గనిర్దేశం చేశారు. వానాకాలం సాగుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. రైతులకు నష్టాలు రాకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల ప్రణాళిక చేపట్టాలని సూచించారు. నాణ్యమైన బియ్యం ఉత్పత్తి, నిల్వ, మార్కెటింగ్ వ్యవస్థలను బలోపేతం చేయాలని నిర్ణయించామని చెప్పారు. రైతులకు లాభదాయకమైన, ఎగుమతి అవకాశాలు ఉన్న వంగడాలపై ప్రత్యేక ప్రోత్సా హకా లని పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు, నిల్వ సదుపాయాలపై నిరంతర సమీక్షా సమావేశాలు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

**హైదరాబాద్,జూన్ 15 :**తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం ప్రారంభమైంది. సోమవారం ఉదయం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసిన మంత్రి.. వారికి పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే విధంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. వారంలో 6 రోజులు మంచి బ్రేక్‌ఫాస్ట్ పాలు, రాగి జావాను అందిస్తున్నామని.. దాదాపు రూ.800 కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్లో చదివితేనే ప్రభుత్వ పథకాలు అందుతాయనే రోజులు రానున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలు కావాలి కానీ ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూల్ వద్దు అనే భావన ఉందన్నారు. దాన్ని తొలగించేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు రూ.800 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కలెక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

## సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

**మంచిర్యాల,జూన్ 15 :** సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు జరుగుతున్నాయని టీఆర్‌ఎస్ చీఫ్ కవిత ఆరోపించారు. కొత్త బొగ్గు బావులు తెచ్చుకుంటే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని, మన హక్కైన డిపెండెంట్ ఉద్యోగాల కోసం రాజీలేని పోరాటం చేయాల్సి ఉందన్నారు. సింగరేణిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే.. వెంటనే సింగరేణికి బకాయి ఉన్న 50 వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను రద్దు చేసి, ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను పెంచుతూ సింగరేణి ఉనికిని దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో చేపట్టిన బొగ్గుబాయి కార్యక్రమంలో భాగంగా.. కాసిపేట మైన్-1ను ఆమె సందర్శించారు. నేరుగా గనిలోకి వెళ్లి కార్మికులతో మాట్లాడి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కాసిపేట నుంచే వారం రోజుల పాటు సాగనున్న ఈ 'బాయి బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా అవతరించిన టిఆర్ఎస్ కు సింగరేణి బిడ్డల ఆశీర్వాదం కావాలని ఆమె కోరారు. వారసత్వ ఉద్యోగాల్లో సింగరేణి కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసమే.. టీఆర్‌ఎస్, హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) కలిసి పని చేస్తున్నాయని చెప్పారు. పాలసీలు రూపొందించాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలే అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ.. కార్మిక రంగాన్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

## పవన్ కళ్యాణ్‌ను ఆడిస్తున్న బిజెపి

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కళ్యాణ్ వ్యతిరేకిస్తూ మాట్లాడటం కొత్తేమీ కాదని, గతంలోనూ మోడీతో సహా బీజేపీ నేతలు ఇదే తరహాలో తెలంగాణను అవమానించారని గుర్తుచేశారు. ఎంతో మంది యువకులు ప్రాణత్యాగం చేస్తే, తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని సాకారం చేశారని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారు? ఏ సినిమాలో నటిస్తున్నారు? అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడమంటే సినిమాల్లో డైలాగులు చెప్పినంత సులువు కాదని.. నెహ్రూ, గాంధీ కుటుంబాల త్యాగాల చరిత్రను పవన్ శ్రద్ధగా చదువుకుంటే మంచిదని హితవు పలికారు. ప్రధాని మోడీ ఇవాళ రాకెట్ల ముందు నిలబడి ఫోటోలు దిగుతున్నారంటే, ఆ అంతరిక్ష రంగానికి పునాది వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుంచుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్ చాలా పెద్ద హీరో కావడానికి తెలంగాణ ప్రజలు కూడా కారణమని, ఇక్కడి ప్రేక్షకులు చూడబట్టే ఆయన సినిమాలు ఆడాయనే విషయాన్ని మరువరాదని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌కు అక్కడ చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని, వాటిపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో ఇంకా చాలా నేర్చుకోవాల్సి ఉంది. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదు, ఆ విషయంలో ఆయన చాలా చిన్నవాడు. అధికారం ఉందని తెలంగాణ గురించి ఎలా పడితే అలా మాట్లాడితే చూస్తూ ఊరుకోం' అని హెచ్చరించారు. రెండు రాష్ట్రాలు విడిపోయినా అన్నదమ్ములుగా కలిసి ఉండాలని తాము కోరుకుంటున్నామని, కానీ తెలంగాణలో రాజకీయ లబ్ది కోసం ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదని మహేష్ గౌడ్ అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పాలన సాగుతోందని.. ఏపీ సైతం మన వైపు చూసేలా ఇక్కడ పరిపాలన ఉందన్నారు. అయితే, తెలంగాణను కించపరుస్తూ పవన్ కళ్యాణ్ ఇంతలా మాట్లాడుతున్నా.. బీఆర్ఎస్ నేతలు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. వీరి మౌనం వెనుక బీజేపీ, బీఆర్ఎస్, పవన్ కళ్యాణ్ మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందం స్పష్టంగా అర్థమవుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.

## అమెరికా మిస్సోరిలో కుప్పకూలిన విమానం

### - ప్రమాదంలో 12 మంది దుర్మరణం



**వాషింగ్టన్,జూన్ 15 :**అమెరికాలోని మిస్సోరీ రాష్ట్రంలో ఓ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న 12 మంది చనిపోయారు. స్కైడైవింగ్ చేసే వారిని తీసుకెళు ్తుండగా బట్లర్ మెమోరియల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఈదుర్ఘటన జరిగింది. ప్లేన్ టేకాఫ్ అయిన తర్వాత రన్‌వేకు సుమారు 300 గజాల దూరంలో క్రాష్ అయింది. చనిపోయిన వారిలో 11 మంది స్కైడైవర్లు, ఒక పైలట్ ఉన్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఇరాన్, అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది: ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఆదివారం ప్రకటించారు. ఈ చారిత్రాత్మక ఒప్పందంపై వచ్చే శుక్రవారం (జూన్ 19) స్విట్జర్లాండ్‌లో ఇరు దేశాలు అధికారికంగా సంతకాలు చేయనున్నాయి. పాకిస్థాన్, ఖతార్, సౌదీ అరేబియా, టర్కీ దేశాలు ఈ శాంతి చర్చలలో కీలక మధ్యవర్తులుగా వ్యవహరించాయి. ఈ దౌత్యపరమైన ముందడుగును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా ధ్రువీకరించారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు!" అని ఆయన పోస్ట్ చేశారు. అంతేకాకుండా, హర్మూజ్ జలసంధిపై ఉన్న అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని తక్షణమే తొలగిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. వాణిజ్య నౌకల రాకపోకలకు జలసంధిని తిరిగి తెరుస్తున్నట్లు స్పష్టం చేశారు. "ప్రపంచ దేశాల నౌకలు.. మీ ఇంజన్లను స్టార్ట్ చేయండి. చమురును ప్రవహించనివ్వండి!" అంటూ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెం గరీబాబాది కూడా ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ద్వారా ఈ ఒప్పందాన్ని, జూన్ 19 స్విట్జర్లాండ్ షెడ్యూల్‌ను అధికారికంగా ధ్రువీకరించారు.

## కేరళలో నిపా వైరస్ కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

చర్యలను చేపట్టింది. ఇరు రాష్ట్రాల మధ్య నిరంతరాయంగా జరిగే రాకపోకల దృష్ట్యా ముందు జాగ్రత్తగా సరిహద్దులను అప్రమత్తం చేసినట్లు అధికారులు తెలిపారు. నీలగిరి జిల్లా కలెక్టర్ లక్ష్మి భవ్య తన్నీరు ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ సిబ్బంది రంగంలోకి దిగారు. తాళూర్, నాడుగని, నంబియార్‌కున్ను, సోలాడి, పట్టవాయల్ వంటి కీలక సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక వైద్య బృందాలను మోహరించారు. కేరళ నుంచి వచ్చే ప్రయాణికులు, పర్యాటకులలో నిపా వైరస్ లక్షణాలు ఉన్నాయా.. లేదా..? అని నిశితంగా స్క్రీనింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా వ్యాపార, ఉపాధి నిమిత్తం ప్రతిరోజూ కేరళకు వెళ్లి వచ్చే సరిహద్దు గ్రామాల ప్రజలు, వలస కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రైవేట్ ఆస్పత్రులను యంత్రాంగం అప్రమత్తం చేసింది. నిపా వైరస్ లక్షణాలతో కూడిన ఏ ఒక్క అనుమానిత కేసు వచ్చినా వెంటనే ఆరోగ్య శాఖకు సమాచారం అందించాలని వైద్య సంస్థలకు ఆదేశాలు జారీ అయ్యాయి. కేరళ నుంచి వచ్చే వారికి జ్వరం లేదా శ్వాసకోశ సమస్యలు ఉంటే స్వచ్ఛందంగా వైద్య సహాయం తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో ఇప్పటివరకు ఎలాంటి నిపా వైరస్ ముప్పు నిర్ధారణ కాలేదని, ఈ చర్యలన్నీ కేవలం ముందస్తు జాగ్రత్తలు మాత్రమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని ఆమె కోరారు. కేరళలో మారుతున్న పరిస్థితులను తాము నిరంతరం సమీక్షిస్తున్నామని, జిల్లా యంత్రాంగం ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధతతో ఉందని తెలిపారు.

## శ్రీశైలంలో కిషన్ రెడ్డి దంపతులు

**శ్రీశైలం,జూన్ 15 :**శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను సోమవారం ఉదయం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ మహాద్వారం వద్ద దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. కిషన్ రెడ్డి దంపతులు శ్రీ స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వేద ఆశీర్వచనాలు పలుకగా, ఈవో స్వామి వార్ల శేష వస్త్రాలు, ప్రసాదాలను బహూకరించారు.

## తెలంగాణ ఉద్యమం నాలో స్ఫూర్తి నింపింది

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నిరాకరించిన విషయాన్ని మరోసారి ప్రస్తావించారు. అమరులకు నివాళులు అర్పించడానికి పర్మిషన్ కావాలా అంటూ కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అగౌరవపరుస్తుంది. ఇది నా నేల కాదా ? నా దేశం కాదా? అంటూ నిలదీశారు. క్రిమినల్ పార్టీలతో పోరాటామని స్పష్టం చేశారు. పార్టీ ప్రయోజనాల కంటే దేశ సమగ్రతకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు జనసేన ఏనాడు అడ్డు చెప్పలేదని, ఏపీని విభజించిన తీరును మాత్రం వ్యతిరేకించానని వెల్లడించారు.

లక్ష మంది సభ్యత్వంతో ప్రారంభమైన పార్టీ నేడు 20 లక్షల కు పైగా సభ్యత్వాలు వచ్చాయని వివరించారు. దేశ స్ఫూర్తిని ప్రతితరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జాతీయవాదాన్ని అర్థం చేసుకోవాలంటే ఢిల్లీ కేంద్రంగానే మాట్లాడాలని పేర్కొన్నారు.

## తెలంగాణలో 18 నుంచి భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వారికి మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరమని వారికి స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల తీవ్రత పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఉన్నతాధికారులకు తెలిపారు. ప్రజల ప్రాణాలతోపాటు వారి ఆస్తుల రక్షణెలి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పటికప్పుడు ప్రజలకు తాము చేసిన మంచి పనులు చెప్పుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ను నమోదు చేయాలని, గ్రామాల్లో వచ్చిన సమస్యలను కూడా ఆయా శాఖలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన శంకుస్థాపనలు, ఆస్తుల వివరాలన్నీ నమోదు చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 16 నుంచి జూన్ 12 వరకు చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. 9 రోజుల పాటు రాష్ట్రమంతటా జరిగిన కార్యక్రమాలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా వచ్చిన ఫలితాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా అన్ని విభాగాలు తాము జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను సమర్పించాయి. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో చురుగ్గా పాల్గొన్న విభాగాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రధాన కార్యదర్శుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతినెలా క్షేత్రస్థాయికి వెళ్లాలని గతంలోనే ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లని అధికారులు, జిల్లా కలెక్టర్లపై తనకు నివేదిక ఇవ్వాలని చీఫ్ సెక్రటరీని సీఎం ఆదేశించారు. వారిపై క్రమశిక్షణా ఉల్లంఘన చర్యలు ఎందుకు తీసుకోకూడదో.. వెంటనే వివరణ కోరాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని అధికారులను ఉపేక్షించవద్దని హెచ్చరించారు.

ఇప్పటికీ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలుంటే.. వెంటనే ఆ జాబితాను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడ కొత్తగా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను కూడా చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యా, వైద్య విభాగాల్లో అన్ని స్థాయిల్లో ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి కాలేజీల వరకు, పీహెచ్ సీ నుంచి ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి వరకు ఉద్యోగులందరికీ ఇదే అటెండన్స్ విధానం పాటించాలన్నారు. రాష్ట్రస్థాయిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించినట్లే.. జిల్లాల వారీగా వెంటనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై వెంటనే

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

■ జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు









ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 15 (పీపుల్స్ న్యూస్)

ప్రజావాణిలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారుప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 73 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 21,పెన్షన్ లకు 21,ఇతర శాఖలకు సంబంధించినవి 31 దరఖాస్తులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల అర్జీలను నేరుగా జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి వెంటనే కంప్యూటర్ ఆధారిత రశీదు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించినవారు తమ సమస్య స్థితిగతులను కంప్యూటర్ రసీదు ద్వారా పరిశీలించుకోవచ్చు అని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిఆర్ఓ రవి కుమార్, ఆర్డీవో కృష్ణవేణి,అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో ఏర్పాటుచేస్తున్న మెగా జాబ్ మేలా

■ వెంకటాపూర్ మండలంలోని అన్ని గ్రామాల యువతి-యువకులు వినియోగించుకోవాలి

■ 70 ప్రైవేట్ కంపెనీలలో మెగా జాబ్ మేళా

■ యువత సన్మార్గంలో నడిచే దిశగా మంచి అవకాశం

■ కట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్

■ (వెంకటాపూర్(రామప్ప)మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-కట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్)



ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 15( పీపుల్స్ న్యూస్)

తేదీ:17-06-2026 నాడు ములుగు జిల్లా నిరుద్యోగ యువతి,యువకులకు రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క చొరవతో దాదాపు 70 ప్రైవేట్ కంపెనీలతో ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోనీ ఎం ఆర్ ఫంక్షన్ లో జిల్లా పోలీస్ శాఖ,జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా యువతకి మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్న సందర్భంగా ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెంకటాపూర్ మండల యూత్ మండల అధ్యక్షులు-కట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్ అన్నారు.ములుగు జిల్లా యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్ర మంత్రి సీతక్క కృషి చేస్తున్న మంచి అవకాశాన్ని ములుగు జిల్లా యువతి యువకులు ఉపయోగించుకుని తల్లి తండ్రులకు బాసటగా నిలవాలని మండల యూత్ అధ్యక్షులు కట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్ సూచించారు.

# జిల్లా అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

■ పెండింగ్ దరఖాస్తులు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

■ జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు






ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 15( పీపుల్స్ న్యూస్)

జిల్లా అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, పెండింగ్ దరఖాస్తులు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్‌లో రెవెన్యూ అధికారులతో భూ భారతి, భూ సేకరణ, రామచంద్రపురం భూముల రీ సర్వే, మీసేవ ధ్రువీకరణ పత్రాల మంజూరు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతి కార్యక్రమం అమలు పురోగతి, భూ రికార్డుల పరిశీలన, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అవసరాలకు, అభివృద్ధి పనులకు సంబంధించిన భూ సేకరణలో నిబంధనలు పాటిస్తూ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.రామచంద్రపురం భూముల రీ సర్వే అంశంపై పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలు, సర్వే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు స్పష్టమైన హక్కులు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.మీసేవ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉండకూడదని, ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ సేవలను నిర్దిష్ట గడువులో అందించేలా సంబంధిత అధికారులు పనిచేయాలని ఆదేశించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పురోగతిపై సమీక్షిస్తూ, సంబంధిత అధికారులు సమగ్రంగా పనిచేసి అన్ని వివరాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల అమలు, భూ సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, పెండింగ్ సమస్యలు లేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి,డీఆర్ఓ రవికుమార్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మంజుల, మహేష్ బాబు, అన్ని మండలాల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగిపోయే లిఫ్ట్‌లు - మొరాయించే ఎస్కలేటర్లు! : నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా 'ఉప్పల్ స్కైవాక్'



**హైదరాబాద్ :** రూ.కోట్లు పెట్టి వెచ్చించి అందుబాటులోకి తెచ్చిన ఉప్పల్ స్కైవాక్ నిర్వహణ లోపాలు మరోసారి తేటతెల్లమయ్యాయి. తరచుగా లిఫ్ట్‌లు ఇబ్బందులు పెడుతుండటంతో పాదచారులు ఇందులో ఇరుక్కుపోతున్నారు. తాజాగా ఓ యువకుడు దాదాపు రెండున్నర గంటల పాటు లిఫ్ట్‌లో ఉండిపోయి తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. రెండేళ్ల కిందట ముగ్గురు విద్యార్థులు 45 నిమిషాల పాటు అందులోనే ఉండిపోయారు. నిర్వహణను చూసుకోవడానికి గుత్తేదారున్నప్పటికీ అవేమీ వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

హెచ్ఎండీఏ అధికారులు ఈ స్కై వాక్ నిర్వహణను గాలికి వదిలేశారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ ఉప్పల్? స్కైవాక్ కోసం రూ.30 కోట్లు ఖర్చు చేశారు. దీనిని 2023 చివర్లో అందుబాటులోకి తీసుకువచ్చారు. బస్ స్టేషన్, మెట్రో రైల్వేస్టేషన్, ప్రధాన రహదారిని కలుపుతూ స్కైవాక్?ను నిర్మించారు. రోడ్డు దాటే పాదచారుల ప్రమాదాలు తగ్గించడం, మెట్రో, బస్ అనుసంధానం చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. రోజూ 20 నుంచి 30 వేల మంది ఈ స్కైవాక్?ను ఉపయోగించుకుంటున్నారు. ఇందులోని నిర్వహణ లోపాల కారణంగా పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. అన్నివైపులా కలిపి మొత్తం 8 లిఫ్టులు ఉన్నాయి. ఒక్కో లిఫ్టులో 15 నుంచి 16 మంది వెళ్లేలా డిజైన్ చేశారు.పాదచారులకు ప్రాణ సంకటంగా మారిన స్కైవాక్ : రాత్రి సమయాల్లో ఎవరైనా లిఫ్ట్‌లో ఇరుక్కుపోతే నరకయాతన తప్పడం లేదు. లిఫ్ట్ ఆగిపోతే ఎలాంటి పవర్ బ్యాకప్ ఉండటం లేదు. అత్యవసర సమయాల్లో టెక్నీషియన్ రావడానికి 2 గంటల సమయం పడుతుంది. తాజాగా ఓ యువకుడు లిఫ్ట్?లోనే ఉండిపోయారు. అక్కడ పేర్కొన్న అత్యవసర నంబర్లకు సమాచారం అందించినప్పటికీ ఫలితం ఏమీ లేదు. చివరికి సమాచారం అందుకున్న సంబంధిత టెక్నీషియన్ స్కైవాక్ దగ్గరకు వచ్చేసరికి చాలా ఆలస్యం జరిగింది. ఆ యువకుడు బయటపడి కన్నీరుమున్నీరయ్యాడు. తను హార్ట్? పేషెంట్?నని బాధపడ్డాడు. ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ఇదే లిఫ్ట్?లో చిన్న పిల్లలు ఉంటే ఎలా అంటూ ఆందోళన చెందాడు.శుభ్రత లేని స్కైవాక్?పై జారిపడుతున్నా : స్కైవాక్?పై శుభ్రత, లైటింగ్ సరిగ్గా ఉండటం లేదని పాదచారులు వాపోతున్నారు. వర్షం పడినపుడు పైకప్పు నుంచి నీరు కారుతోంది. కొన్నిసార్లు స్కైవాక్ ఫ్లోర్ మీద జారిపడిపోతున్నారు. రాత్రి వేళల్లో కొన్నిచోట్ల లైట్లు ఆఫ్?లో ఉంటున్నాయి. సీసీ కెమెరాలున్నప్పటికీ మానిటరింగ్ సరిగ్గా లేదని పలువురు చెబుతున్నారు. మహిళలు రాత్రి సమయాల్లో ఒంటరిగా వెళ్లాలంటే భయపడుతున్నారు. హాకర్స్?, బిచ్చగాళ్ల హడావుడి ఎక్కువగా ఉందంటున్నారు. లిఫ్ట్?ల మాదిరిగానే ఎస్కలేటర్లూ తరచుగా ఆగిపోతున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.లిఫ్ట్?ను వినియోగిస్తున్నపుడు జాగ్రత్తలు తప్పనిసరి : లిఫ్ట్? డోర్స్? ఓపెన్? కాకముందే కొంతమంది వాటిని బలవంతంగా తెరవడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే అలా చేయడం ప్రమాదకరం.లిఫ్ట్?లో వెలుతురు కోసం ఏర్పాటు చేసిన లైట్ల గురించి తెలియకుండా ఆన్, ?ఆఫ్? చేయకూడదు. అత్యవసర సమయంలో లిఫ్ట్? స్టాప్? బటన్?ను ఉపయోగించాలి. లిఫ్ట్? అకస్మాత్తుగా ఆగిపోతే ఎలాంటి కంగారు, టెన్షన్? పడకూడదు. వార్నింగ్? అలారం బటన్?ను నొక్కితే క్షణాల్లో బయటి నుంచి సహాయం అందుతుంది. కానీ బలవంతంగా లిఫ్ట్? తలుపులను తెరిచేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నాలు చేయకూడదు.

# ప్రాణాలకు తెగించి కాపాడిన గౌడ బిడ్డలకు సన్మానం



(వెంకటాపూర్ )ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 15( పీపుల్స్ న్యూస్)

తాటి చెట్టు పైన కాలు జారీ ప్రమాదం లో చిక్కుకున్న మండ సాంబయ్య గౌడ్ ను తాటి చెట్టు ఎక్కి కాపాడిన సాహస వీరులు పులి రమేష్ గౌడ్ దొమ్మటి రాజు గౌడ్ లను కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సన్మానం సంఘం నాయకులు మనిషి ప్రాణాలు కాపాడినసాహస వీరులను ప్రభుత్వం గుర్తించాలి. కేజీకేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ సర్పంచ్ ల పోరం జిల్లా నాయకులు మునిని పల్లి కుమార్ గౌడ ఉద్యోగుల ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ మేడి చైతన్య గౌడ్ ములుగు వెంకటాపూర్ మండలకేంద్రానికి చెందిన మండ సాంబయ్య గౌడ్ తన విధి నిర్వహణలో భాగంగా (11/6/2026 రోజున తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవాషత్తు కాలు జారీ కింద పడుతున్నా సమయంలో కేకలు వేయగానే అక్కడ అందుబాటులో ఉన్నా పులి రమేష్ గౌడ్ దొమ్మటి రాజు గౌడ్ తమ ప్రాణాలను లెక్క చేయకుండా చెట్టు ఎక్కి ప్రమాదం లో ఉన్నా సాంబయ్య గౌడ్ రక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో వారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రమాదం లో కాపాడిన వారిని జిల్లా కలెక్టర్ గుర్తించాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన కాటమయ్య రక్షణ కిట్లను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాలా మధుకర్ గౌడ్ కౌండిన్య ప్రజా వైద్యులు కైరి అనిల్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులువత్సవాయి సారయ్య గౌడ్ మునిగాల వెంకటేష్ గౌడ్ పైడిమల్ల భరత్ గౌడ్ గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఈ 17న జరిగే కేటీఆర్ సమావేశాన్ని విజయవంతం చేయాలి'



**ఖమ్మం రూరల్, జూన్ 15 :** ఈ నెల 17వ తేదీన పాలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్న పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభను సూపర్ సక్సెస్ చేయాలని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా పరిశీలకుడు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, పాలేరు నియోజకవర్గ అబ్జర్వర్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి క్రాస్ రోడ్డు సమీపంలోని శ్రీ హర్ష కన్వెన్షన్ ను వారు పరిశీలించారు. కన్వెన్షన్ మౌలిక వసతులు, పార్కింగ్ ప్రదేశం, భోజన వసతి ఏర్పాట్లు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మరికొద్ది రోజుల్లో తెలంగాణలో ప్రారంభం కాబోతున్న ఓటర్ సవరణ విధివిధానాలు, బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత నమోదు, పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కార్యకర్తలు, నాయకులకు కేటీఆర్ దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని, ఈ సమావేశం పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరగబోతుందన్నారు. ఖమ్మం రూరల్ తిరుమలయపాలెం కూసుమంచి నేలకొండపల్లితో పాటు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కార్యకర్తలు సుమారు 2,000 మంది హాజరయ్యే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కార్యకర్తలు క్రమశిక్షణతో మెలిగి నాయకులు ఇచ్చే సందేశాన్ని తిరిగి క్షేత్రస్థాయిలో అమలు పరచాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల మాజీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, నేలకొండపల్లి మండల మాజీ ప్రెసిడెంట్ ఉన్న బ్రహ్మయ్య, కూసుమంచి మండలం మాజీ ప్రెసిడెంట్ వేముల వీరయ్య తోపాటు పలువురు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత :



**నల్లగొండ, జూన్ 15 :** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, అందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించి విరివిగా మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని నల్లగొండ నగర 48వ డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకుడు యామ దయాకర్ అన్నారు. సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా క్లీన్ హోమ్ గ్రీన్ హోమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 48వ డివిజన్ ను పరిశుభ్రమైన డివిజన్ గా, ప్లాస్టిక్ రహిత డివిజన్ గా హరితమైన ఆహ్లాదకరమైన డివిజన్ గా మార్చాలని, దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని డివిజన్ ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంచాలపు శ్రీనివాస్, దాసరి వెంకట్, జీనుగుల శివ, తోట భగత్, గడగోజు విజయ్, చిన్నబోయిన గణేష్, మిరియాల శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావుపై వ్యాఖ్యలకు నిరసనగా పోలీసులకు ఫిర్యాదు




**జూన్ 15॥ ॥హుజూరాబాద్**
మాజీ మంత్రి హరీష్ రావు పై కాంగ్రెస్ నాయకుడు సంపత్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం హుజూరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తిప్పారపు సంపత్ ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ రాజకీయ విమర్శలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాసేవలో ఉన్న హరీష్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మారేపల్లి సుశీల, ముక్క రమేష్, బర్మావత్ యాదగిరి నాయక్, అక్కెనపల్లి శిరీష, కొంర్ర నరేష్, విడపు అనురాగ్, తలకొక్కుల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన స్కూళ్లు - బస్సులు, ఆటోల ఫిట్‌నెస్‌పైనే ఆందోళన!



**హైదరాబాద్,**వేసవి సెలవుల అనంతరం తెలంగాణలోని పాఠశాలలు సోమవారం పునఃప్రారంభం అయ్యాయి. విద్యార్థులకు స్వాగతం పలికేందుకు ఆయా స్కూళ్ల యాజమాన్యాలు రకరకాల ఏర్పాట్లు చేశాయి. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టూల్స్ ఉపయోగించి పాఠాలు బోధించేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. సీఎం బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్ అనే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి వారానికి మూడు రోజులపాటు గుడ్లు, మరో మూడు రోజులు రాగిజావ, మధ్యాహ్న భోజనంతో పాటు విద్యాకిట్లు అందించనున్నారు. కొన్నిచోట్ల ఇప్పటికీ తరగతి గదులు, వాష్?రూమ్స్, మూత్రశాలల కొరత వేధిస్తుండటం గమనార్హం.ఆటోల్లో పరిమితికి మించితే ప్రమాదమే : రాష్ట్రంలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు వేలాది మంది స్కూల్? బస్సులు, ఆటోల్లో రాకపోకలు సాగించడం సాధారణమే. కానీ కొందరు ఆటో డ్రైవర్లు పరిమితికి మించి బాలబాలికలను పాఠశాలలకు తీసుకువెళ్తుంటారు. ఇరుకిరుకు ప్రయాణం విద్యార్థులను త్వరగా అలసిపోయేలా చేస్తోంది. ఈ నేపథ్యంలో బడి పిల్లల రవాణా విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.పిల్లలను తరలించే ఆటోలకు తప్పనిసరిగా పాఠశాల ఆటో అనే బోర్డు ఉండాలి.పరిమితికి మించి పిల్లలను ఆటోల్లో ఎక్కించకూడదు. తక్కువ డబ్బులు తీసుకుంటున్నాడని ఎక్కువ మందిని తరలిస్తామంటే అటువంటి చర్యలను ప్రోత్సహించకూడదు.

బస్సు, ఆటో డ్రైవర్‌కు లైసెన్సు, వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు ఉన్నాయా? లేవా? అనేది ఒకటికి రెండుసార్లు చూసుకోవాలి. డ్రైవర్ చిరునామా, కుటుంబ నేపథ్యం, గతంలో ఎక్కడైనా ప్రమాదాలు చేసిన ఉదంతాలు ఉన్నాయేమో క్షుణ్ణంగా విచారణ చేయాలి. మద్యం, ధూమపానం వంటి అలవాట్లు ఉండేవారిని వీలైనంత మేర దూరంగా పెట్టాలి.

ఆటో కండిషన్ బాగున్నా పిల్లలను క్రమపద్ధతిలో కూర్చోబెడుతున్నారో లేదో నిశితంగా పరిశీలించాలి. ఆటోలో పిల్లలు ఊగులాడకుండా, గెంతులాడకుండా చూసుకోవాల్సిన బాధ్యత తప్పనిసరిగా డ్రైవర్‌దే. ఇందుకోసం పక్కన గ్రిల్స్?ను ఏర్పాటు చేయించాలి.

పిల్లలను డ్రైవర్ పక్క సీటులో ఎట్టిపరిస్థితుల్లోనూ కూర్చోబెట్టుకోకూడదు.

ఏ కారణం చేతనైనా ఆటో డ్రైవర్ స్థానంలో కొత్త చోదకుడు వస్తే అతడి వ్యక్తిగత వివరాలు, అలవాట్లు ముందే తప్పనిసరిగా తెలుసుకోవాలి.ఆటోడ్రైవర్ అడ్రస్?, ఐడీ కార్డు స్కూళ్లో తప్పనిసరిగా ఉండేలా ప్రధానోపాధ్యాయుడు ఆదేశాలు ఇవ్వాలి. పాఠశాల యాజమాన్యాలు నెలకొకసారి ఆటో, బస్సు డ్రైవర్లతో మీటింగ్?లు నిర్వహించి ట్రాఫిక్ రూల్స్ తెలియజేయాలి.

కొందరు డ్రైవర్లు ఆడపిల్లల పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఘటనలు చూస్తుంటాం. అలాంటప్పుడు డ్రైవర్ల గురించి తల్లిదండ్రులు మాటల సందర్భంలో పిల్లలను అడిగి స్వేచ్ఛగా తెలుసుకోవాలి.

ఆటోలకు రెండువైపులా ఇష్టానుసారంగా పిల్లల పుస్తకాల బ్యాగులు తగిలించకూడదు. ఒక్కోసారి ఇరుకు వీధుల్లో ఆటో వెళ్లని క్రమంలో డ్రైవరే జాగ్రత్తగా పిల్లలను చేయిపట్టుకుని రోడ్డు దాటించాల్సిన బాధ్యత ఉంటుంది.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బస్సు ఎక్కించే సమయంలో ట్రాఫిక్?ను గమనిస్తూ, పరిమితికి మించి విద్యార్థులు ప్రయాణం చేస్తుంటే వెంటనే యాజమాన్యాన్ని నిలదీయాలి. స్థానిక పోలీసు, రవాణా శాఖ యంత్రాంగం నిరంతర తనిఖీలు చేపడుతూ, నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై భారీ జరిమానాలతో వాహనాలను సీజ్? చేయాలి. క్రిమినల్ కేసులు నమోదు చేసినప్పుడే చిన్నారుల ప్రయాణం పట్ల యాజమాన్యాలు మరింత బాధ్యతగా మెలుగుతాయి.కేసులు నమోదు చేస్తున్న రవాణాశాఖ : నేటి నుంచి స్కూళ్లు పునఃప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో అధికారులు విద్యా సంస్థల వాహనాలు తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలపై రవాణా శాఖ వెంటనే కేసులు నమోదు చేస్తుంది. ఇవాళ వెయ్యికి పైగా స్కూల్ బస్సులను తనిఖీలు చేసిన ఆర్టీఏ అధికారులు నిబంధనలు ఉల్లంఘించిన 150కి పైగా బస్సులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఫిట్‌నెస్ లేని 35 స్కూళ్ల వాహనాలను సీజ్ చేశారు.

# పొట్లాపూర్ పంప్ హౌస్ నుండి ములుగు మండలంలోని అన్ని చెరువులకు కుంటలకు సాగునీరు ఇవ్వాలి.

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘశీ.
- ములుగు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం.
- జిల్లా ప్రధాన కార్యదర్శిఎండిఅంజద్ పాషా








**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 15 (పీపుల్స్ న్యూస్)**
ములుగు మండలంలోని అన్ని చెరువులకు గుంటలకు పొట్లాపూర్ పంప్ హౌస్ నుండి సాగునీరు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బృందం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ... ములుగు మండలంలోని రైతాంగం వర్షాధారం పైన ఆధారపడి ఎక్కువ శాతం వివిధ రకాల పంటలు పండిస్తారు అన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ మాసంలో వర్షాలు పడనిచో అన్ని రకాల పంటలు ఎండిపోతాయన్నారు. కావున ములుగు మండలంలోని రైతాంగానికి పొట్లాపురం పంప్ హౌస్ నుండి లక్నవరం ఎస్సారెస్పీ కాలువలోనికి పాయింట్ ఇవ్వాలని. మరియు పత్తిపల్లి గ్రామపంచాయతీ రంగయ్య చెరువు నుండి రామయపల్లి గాజుల గట్టు చెరువు వరకు ఆయకట్టు విస్తీర్ణాన్ని పెంచి కాలువ ఇవ్వాలని. పొట్లాపురం పంప్ హౌస్ కింద భూమి కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బోడ రమేష్ మంకిడి కృష్ణయ్య వట్టం సమ్మయ్య సుధాకర్ రమేష్ హనుమ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల ఆరోగ్య భద్రతకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి.

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- రైతులకు సాగునీరు అందించే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఉపాధి హామీ కూలీలకు ఎండల నుంచి రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి
- వైరా నియోజకవర్గంలోని ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం/వైరా /జూన్15/(పీపుల్స్ న్యూస్ )**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు, గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే సాగునీటి వనరుల అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా చేపట్టి, మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. సోమవారం వైరా నియోజకవర్గ పరిధిలో పర్యటించిన జిల్లా కలె క్టర్, వైరా మండలం సొన్నాల లక్ష్మీపురం గ్రామంతో పాటు కొనిజర్ల మండల కేంద్రంలో కొనసాగుతున్న కేనాల్ లింక్ కాలువ పూడికతీత పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి కలెక్టర్ కార్మికులతో మాట్లాడారు. వేతనాలు సకాలం లో అందుతున్నాయా, పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామీణ ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు వ్యవసాయాభివృద్ధికి దోహదపడేలా ఉండాలని అన్నారు. కాలువల పూడికతీత, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు, రైతులకు సాగునీరు అందించే మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు.ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనుల లభ్యతను పెంచి, ఎక్కువ మంది కార్మికులకు పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు అందేలా చూడాలని, కూలీల హాజరు నమోదును పారదర్శకంగా నిర్వహించాలని, మాస్టర్ రోల్స్‌లో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.ఉపాధి హామీ పనుల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని, పనుల నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి పనిని ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ఫోటో క్యాప్చరింగ్ చేసి నమోదు చేయాలని, జియో ట్యాగింగ్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించు కోవాలని కలెక్టర్ అన్నారు. పనుల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకొని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు.ప్రస్తుతం కొనసాగుతున్న అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పని స్థలాల్లో షెడ్ నెట్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించడంతో పాటు, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండల ప్రభావం వల్ల కార్మికులు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో ఉపాధి హామీ పథకం గురించి మరింత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మాస్టర్ కార్డులను పరిశీలించిన కలెక్టర్, పని దినాల నమోదు, హాజరు వివరాలు, చెల్లింపుల స్థితిగతులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.ఈ తనిఖీలలో కొనిజర్ల తహసీల్దార్ అరుణ, ఎంపీడీవో ఉపేంద్రయ్య, సర్పంచ్ గుదే పుష్పావతి, వైరా తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో సక్రు నాయక్, లక్ష్మీపురం సర్పంచ్ నూతి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోరాడి సాధించుకున్న ఎస్సీ వర్గీక రణ జీవో ఫలాలను మాదిగ, ఉపకులాల,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

**వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి**






**ఖమ్మం/వరంగల్ /జూన్15/(పీపుల్స్ న్యూస్)**
సమకాలీన సమాజంలో చదువుతూనే అన్ని సాధ్యమవుతాయని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరు ఆనందరావు మాదిగ వరంగల్ జిల్లా కోఇంచార్జ్ వేల్పుల సూరి మున్నూరు కాపు తెలియజేసినారు వరంగల్ జిల్లా కేంద్రంలోని నేడు చింతబస్తీలో ఎమ్మార్పీఎస్ వరంగలు మండల ఇంచార్జి గంగారపు మల్లన్న మాదిగ అధ్యక్షతన జరిగిన మాదిగ విద్యార్థినీ విద్యార్థుల చదువులపై అవగాహన చైతన్య సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల ఉద్యమాల చరిత్రలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీల అధినేత సామాజిక ఉద్యమాల రథసారథి మహాజననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాలు పైబడి భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అమలు కోసం అనేక త్యాగాలకు ఒడిగట్టి సాధించుకున్న వర్గీకరణ జీవో ఫలాలను మాదిగ విద్యార్థిని విద్యార్థులు ఉపకులాల విద్యార్థిని విద్యార్థులు నేడు అందిపుచ్చుకోవాలని ఆ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే అది కేవలం విద్యతోనే సాధ్యమవుతుందని వారు తెలియజేసినారు జులై ఏడో తేదీ నాటికి ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 32 వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంలో జిల్లాలోని ప్రతి మాదిగ బస్తీలో మాదిగ పల్లెలో మాదిగ ఒప్పుకోలాల పల్లెల్లో బస్తీల్లో నూతన జెండా దిమ్మెలను ఆవిష్కరించాలని దండోరా జెండా ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ అవగాహన సదస్సులో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా సీనియర్ నాయకులు చంద్రశేఖర్, వరంగల్ ఎమ్మార్పీయస్ మండల అధ్యక్షులు కన్నెబోయిన ప్రమోద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మొక్కల కుమార్ మాదిగ,రమేష్ మాదిగ,అనిల్ మాదిగ,సతీష్ మాదిగ, రుత్విక్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఇనాం భూములపై అక్రమాల ఆరోపణలు

## - ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు....




**కుత్బుల్లాపూర్ ,జూన్ 15 (పీపుల్స్ న్యూస్) :** దుండిగల్-గండి మైసమ్మ మండలం దూలపల్లి డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 150/1లో ఉన్న తమ ఇనాం భూమిపై అక్రమాలు జరిగాయని సురకొంటి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు పత్రం అందజేశారు. బాధితుల కథనం ప్రకారం, తమకు చెందిన 2 ఎకరాల 14 గుంటల భూమిలో కొంత భాగాన్ని జీపీఏ ఆధారంగా రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసి, పహాణిలో మ్యూటేషన్ నమోదు చేయించుకున్నారని పేర్కొన్నారు. అదే పత్రాల ఆధారంగా నకిలీ ఓఆర్సీ పొందడంతో పాటు భూమిని నాలా కన్వర్షన్ చేసి ఇతరులకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఆరోపించారు. రఘువీర్ సింగ్ పేరిట ఉన్న 137 ఖాతా నంబర్ భూమికి తమ ఇనాం భూములతో ఎలాంటి సంబంధం లేదని సురకొంటి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ భూమిని ఆధారంగా చేసుకుని జరిగిన రిజిస్ట్రేషన్లు చెల్లవని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్‌ను కోరారు. అధికారులు అవినీతికి పాల్పడి దళితులకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు.

# నీరు నిలిచే ప్రాంతాలను పరిశీలించిన ఎల్బి నగర్ డీసీపీ








**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 15 (పీపుల్స్ న్యూస్) :** భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో సోమవారం ఎల్‌బీ నగర్, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నీరు నిలిచే ప్రాంతాలను ఎల్‌బీ నగర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు , జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎల్బి నగర్ డీసీపీ అనురాధ గుర్తించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం చేపట్టిన నివారణ చర్యలు, ట్రాఫిక్ ఏర్పాట్లను సమీక్షించారు. స్థానిక పోలీసులకు సమస్యాత్మక ప్రాంతాలను నిర oతరం పర్యవేక్షిస్తూ, నీరు నిల్వ సమస్యలను వెంటనే పరిష్క రించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని ఆదేశించారు. వర్షాల సమయంలో ప్రజలు నీరు నిలిచిన రహదా రులను వీలైనంత వరకు నివారించి, తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.

# వర్షాల కారణంగా నీటి నిల్వలు ఏర్పడే ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి

## - సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్






**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 15 (పీపుల్స్ న్యూస్) :** వర్షాల కారణంగా నీటి నిల్వలు ఏర్పడే ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అన్నారు. వర్షాకాలంలో నీటి నిల్వలు, ట్రాఫిక్ సమస్యలు, చెట్లు కూలిపోవడం వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం జూమ్ సమావేశం నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్‌ల వారీగా వాటర్ లాగింగ్ పాయింట్ల పరిస్థితిని సమీక్షించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీ సూచించారు. వాతావరణ శాఖ వర్ష సూచనలను ముందుగానే పరిగణనలోకి తీసుకుని అవసరమైన ప్రాంతాల్లో సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకోవాలని, భారీ వర్షాలు కురిసే రోజుల్లో లా అండ్ ఆర్డర్ ఎస్‌హెచ్‌వోలు అదనపు సిబ్బందిని మోహరించి పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. సీఎంసీ అధికారులతో కలిసి నీటి ప్రవాహ దిశను గుర్తించి, నీరు వేగంగా వెళ్లేలా అవసరమైన చోట్ల చర్యలు చేపట్టి నీటి నిల్వలు తగ్గించాలని తెలిపారు. రోడ్లపై వాహనాలు నిలిచిపోవడం, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కొనసాగుతున్న రోడ్డు పనులు, పూర్తయిన పనుల స్థితిగతులపై కూడా సమీక్ష నిర్వహించారు. వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద విధుల నిర్వహణ కోసం అధికారులకు స్పష్టమైన బాధ్యతలు కేటాయించాలని సూచించారు. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విభాగాలు సీఎంసీ, ఎన్‌డీఆర్ఎఫ్ మరియు ఇతర సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీపీ తెలిపారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి ట్రాఫిక్ అదనపు డీసీపీ హనుమంతరావు, ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ , లా అండ్ ఆర్డర్ అధికారులు పాల్గొన్నారు.

# ఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ ఎం.రమేష్ వార్షిక తనిఖీలు

:- పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం.పెట్రోలింగ్ బలోపేతం,ప్రజా భద్రత,రక్షణపై ప్రత్యేక దృష్టి
:- ఏసీపీ ఎం.రమేష్




**రామగుండం,జూన్ 15 (ప్రజా అక్షరం ప్రతినిధి):-** వార్షిక తనిఖీల్లో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఏసీపీకి గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఏసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి రికార్డులను తనిఖీ చేశారు.

పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులు,రికార్డులను పరిశీలించి,పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఎంతమంది సిబ్బంది ఉన్నారు. వారు ఏయే విధులు నిర్వహిస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ పరిధిలో ఎలాంటి కేసులు నమోదవుతున్నాయనే అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో 5ఎస్, ఫంక్షనల్ వర్టికల్స్ సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలని సూచించారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త వ్యక్తులు, అనుమానితుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, పట్టణంలోని ముఖ్య ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలని,డయల్-100కు వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాల ద్వారా పకడ్బందీగా గస్తీ నిర్వహిస్తూ నేరాలను నియంత్రించాలని తెలిపారు. ముఖ్యంగా తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందడంతో పాటు పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రోజువారీ వాహన తనిఖీలు, డ్రంకెన్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్‌లపై కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. అదేవిధంగా రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమ నిబంధనలు,హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగంపై వాహనదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,
ఎస్ఐలు రమేష్,మనోహర్,అనూష తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# 'బెంచ్‌మార్క్' ధరల కంటే అంచనా వ్యయం ఎందుకు పెరిగింది?' : మెట్రో రెండో దశపై కేంద్రం సందేహాలు



**: హైదరాబాద్** మెట్రో రైలు రెండో దశపై కేంద్ర ప్రభుత్వం అడిగిన సందేహాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర వివరణలు పంపింది. కారిడార్ల వారీగా సమాధానాలు ఇస్తూ మున్సిపల్, అర్బన్ డెవలప్?మెంట్ శాఖ తాజాగా లేఖ పంపింది. సత్వరం మెట్రో విస్తరణకు అనుమతులు మంజూరు చేయాలని కేంద్రాన్ని మరోసారి కోరింది. ఎల్‌అండ్‌టీ కంపెనీ నుంచి మెట్రోరైలు మొదటి దశ స్వాధీనం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రెండో దశ ఎ, బీ కారిడార్లలో మార్పులు చేసి కేంద్రానికి పంపించింది. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ కోరినట్లు ఫ్యూచర్ సిటీ మెట్రోరైలు కారిడార్‌ను రెండో దశ నుంచి రాష్ట్ర ప్రభుత్వం తేసేసింది. దానిని మూడో దశకు మార్చింది. ప్రస్తుతానికి రెండో దశలో ఏడు కారిడార్ల పాజెక్టు సమగ్ర వివరాలను మాత్రమే కేంద్రానికి పంపింది. వీటిని పరిశీలించిన కమిటీ మెట్రో బెంచ్‌మార్క్ ధరల కంటే ప్రతిపాదిత నిర్మాణ వ్యయం ఎక్కువగా ఉండటంపై పలు సందేహాలను వ్యక్తం చేసింది. ఎక్కువగా పాతబస్తీలో నిర్మించబోయే మెట్రోరైలు కారిడార్‌పై ప్రశ్నలు అడిగింది. ఇక్కడ ఎందుకు ఎక్కువ ఖర్చు అవుతుందని సందేహం వ్యక్తం చేసింది. ఆ వ్యయాన్ని సమర్థిస్తూ సంబంధిత కారణాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వివరించింది. నెట్‌వర్క్ అంతటా ఆదాయం : మెట్రోరైలు పాలసీ, మార్గదర్శకాల ప్రకారం మెట్రో ప్రాజెక్టుల ఎకనామిక్ ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్(సమర్థిస్తూ సంబంధిత కారణాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వివరించింది. నెట్‌వర్క్ అంతటా ఆదాయఈఐఆర్ఆర్) కనీసం 14 శాతందా ఉండాలని నిబంధన ఉంది. ట్రాఫిక్ రద్దీ తగ్గడం, వాహనాను నుంచి కర్బన ఉద్గారాల తగ్గింపు, ప్రయాణ సమయం ఆదా, రహదారి ప్రమాదాల నివారణ వంటి సానుకూల ప్రయోజనాల ఆధారంగా ఈఐఆర్ఆర్‌ను లెక్కగడతఉద్గారాల తగ్గింపు, ప్రయాణ సమయం ఆదా, రహదారి ప్రమాదాల నివారణ వంటి సానుకూలారు. హైదరాబాద్ మెట్రో రెండో దశలోని ఏడు కారిడార్లు ఈ పరిమితిని మించే 14 నుంచి దాదాపు 20 శాతం వరకు ఈఐఆర్ఆర్‌ను కలిగి ఉన్నాయి. రెండో దశలోని ఏడు కారిడార్లలో నాలుగు నేరుగా మొదటి దశ కారిడార్లకు పొడిగింపుగా(కొనసాగింపుగా) ఉన్నాయి. ఈ కనెక్టివిటీతో ప్రయాణికుల సంఖ్య పెరగడమే కాకుండా మొత్తం నెట్‌వర్క్ అంతటా అధిక ఆదాయం లభిస్తుందని అంచనా వేశామని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం వివరించింది. సిగ్నలింగ్‌లో అదనపు ఖర్చులు : మెట్రో మొదటి దశలో ఉపయోగిస్తున్న థేల్స్(ప్రస్తుతం హిటాచీ) సీబీటీసీ సిస్టంనే రెండో దశలోని పొడిగింపు కారిడార్లలో ఉపయోగించాల్సి ఉంటుంది. వారిచ్చే సాఫ్ట్‌వేర్‌పై ఆధారపడాల్సి రావడంతో సిగ్నలింగ్‌లో 50 శాతం, టెలికాంలో 25 శాతం అదనపు పరిగణనలోకి తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వివరించింది.


# ఇజ్రాయెల్‌కు మోదీ సర్కార్ బ్లైండ్ సపోర్ట్- విదేశాంగ విధానంలో సమతుల్యత అవసరం

**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలకు ము గింపు పలికే దిశగా అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. అయితే ఈ పరిణామాలను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధా నంపై తీవ్ర విమర్శలు గుప్పించింది. అయితే ఈ పరిణామం భారత్ ఎదుర్కొంటున్న ఆర్థిక, విదేశాంగ సవాళ్లకు పూర్తి పరిష్కారం కాదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్, ప్రస్తుతం మళ్లీ ప్రాంతీయ, ప్రపంచ రాజకీయాల్లో ప్రభావాన్ని పెంచుకుంటోందని, ఇది భారత్?కు సవాల్?ను విసురుతోందని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జూన్ 19న జెనీవాలో ఒక ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందన్న సమాచారం సానుకూల పరిణామని జైరాం రమేశ్ అన్నారు. అయితే ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెలువడకపోయినా, ఈ చర్య ప్రాంతీయ స్థిరత్వానికి దోహదపడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందాన్ని అమెరికా, ఇరాన్ మాత్రమే కాకుండా ఇజ్రాయెల్ కూడా గౌరవిస్తే పరిస్థితులు మరింత మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తాత్కాలిక ఒప్పందంగా ప్రారంభమైనా, భవిష్యత్తులో శాశ్వత శాంతి, సాధారణ సంబంధాల పునరుద్ధరణకు ఇది మార్గం సుగమం చేయాలని ప్రపంచవ్యాప్తంగా ఆకాంక్షలు



ఉన్నాయని పేర్కొన్నారు. హర్మూజ్ తెరవడం భారత్‌కు ప్రయోజనంప్రపంచ చమురు రవాణాలో కీలక పాత్ర పోషించే హర్మూజ్?ను పూర్తిసాయిలో తిరిగి తెరవబడితే భారత్‌కు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని జైరాం రమేశ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఇంధన దిగుమతులపై ఆధారపడే భారత ఆర్థిక వ్యవస్థకు ఇది అనుకూల ప్రభావం చూపుతుందని తెలిపింది. అయితే, ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక సమస్యలకు ఈ పరిణామం ఒక్కటే పరిష్కారం కాదని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం ప్రారంభానికి ముందే రూపాయి విలువపై ఒత్తిడి పెరిగిందని, డాలర్ల డిమాండ్-సరఫరా మధ్య అంతరం విస్తరించిందని గుర్తుచేశారు. ఆర్థిక వ్యవస్థపై ఆందోళనలదేశీయ డిమాండ్ మందగించడం వల్ల ప్రైవేట్ పెట్టుబడులు బలహీనంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. గత దశాబ్ద కాలంగా వాస్తవ వేతనాల్లో పెద్దగా పెరుగుదల లేదని ఆరోపించారు. అదేవిధంగా చైనా నుంచి దిగుమతులను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దీంతో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడకపోవడంతో పరిశ్రమల విస్తరణ కూడా ఆశించిన స్థాయిలో జరగలేదని విమర్శించారు. అదేవిధంగా చైనా నుంచి దిగుమతులను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పన్ను శాఖలు, దర్యాప్తు సంస్థలకు ఉన్న విస్తృత అధికారాలు పెట్టుబడిదారుల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని కూడా ఆయన ఆరోపించారు. మోదీ విదేశాంగ విధానంపై విమర్శలుఇజ్రాయెల్ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. ఇజ్రాయెల్‌కు మోదీ ప్రభుత్వం "గుడ్డి భక్తి"తో, బేషరతుగా మద్దతు ఇస్తోందని జైరాం రమేశ్ ఆరోపించారు. "మోదీ తన వైఖరిని మార్చుకుంటారని ఆశించడం చాలా ఎక్కువ అవుతుంది. కానీ మానవతా దృక్పథం, భారతదేశం గతంలో అనుసరించిన విధానాలు మాత్రమే కాదు, దేశ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కూడా ప్రస్తుతం కనిపిస్తున్నదానికంటే మరింత సమతుల వైఖరి అవసరం" అని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ప్రభావం పెరిగిందన్న కాంగ్రెస్2008 ముంబయి ఉగ్రదాడుల అనంతరం భారత్ అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్‌ను ఒంటరిని చేయడంలో విజయం సాధించిందని జైరాం రమేశ్ పేంఏర్పడకపోవడంతో పరిశ్రమల విస్తరణ కూడా ్కొన్నారు. అయితే ప్రస్తుతం పాకిస్థాన్ ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో మళ్లీ ప్రభావాన్ని పెంచుకుంటున్నట్లు కనిపిస్తోందని అన్నారు. చైనాతో పాకిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడటం భారత్‌కు కొత్త భౌగోళిక-రాజకీయ సవాళ్లను సృష్టిస్తోందన్నారు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని భారత విదేశాంగ విధానం మరింత చురుకుగా, సమతుల్యంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు.

## కేరళలో 'నిఫా' కలకలం.. తమిళనాడు అలర్ట్.. సరిహద్దుల్లో మెడికల్ క్యాంప్‌లు, ఆంక్షలు




**చెన్నై/ఊటీ, జూన్ 15:** పొరుగు రాష్ట్రమైన కేరళలో మళ్లీ 'నిఫా' వైరస్ (కేసులు వెలుగుచూడటంతో తమిళనాడు ప్రభుత్వం అప్రమత్తమైంది. కేరళ నుంచి తమిళనాడులోకి వైరస్ వ్యాపించకుండా నిరోధించడానికి సరిహద్దు జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించారు. కేరళ, కర్ణాటక రాష్ట్రాలతో సరిహద్దులను పంచుకునే ప్రాంతాలతో పాటు పర్యాటక ప్రాంతాలైన నీలగిరి (ఊటీ), కోయంబత్తూరు జిల్లాలపై ఆరోగ్య శాఖ ప్రత్యేక నిఘా ఉంచింది. తమిళనాడు పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్ () ఆదేశాల ప్రకారం.. కేరళ సరిహద్దుల్లోని వాలామార్, ఉడుమలైపేట, నాడుగాని, తాళూర్, చోలాడి, పాట్టవయల్ సహా 13 కీలక అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద ఆరోగ్య శాఖ ప్రత్యేక బృందాలను మోహరించింది. చెక్‌పోస్టుల వద్ద 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేశారు. కేరళ నుంచి వచ్చే ప్రయాణికులు, పర్యాటకులు, నిత్యం పనుల కోసం సరిహద్దులు దాటే వలస కూలీలకు థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, వాంతులు వంటి నిఫా ప్రాథమిక లక్షణాలు ఉన్నవారిని అధికారులు ప్రత్యేకంగా గుర్తిస్తున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారిని వెంటనే ఐసోలేషన్‌కు తరలించేందుకు సరిహద్దుల్లో అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. నీలగిరి జిల్లా కలెక్టర్, ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (గ్రాఎజం), ప్రైవేట్ క్లినిక్‌లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జ్వరం లేదా మెదడు వాపు లక్షణాలతో వచ్చే రోగుల వివరాలను, వారి ట్రావెల్ హిస్టరీని నిరంతరం గమనించాలని, ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే స్టేట్ సర్వైలెన్స్ విభాగానికి నివేదించాలని స్పష్టం చేశారు.

## ఉచిత బస్సు పథకం వేళ కేరళ మంత్రి తలపై పడిన పాయసం



**తిరువనంతపురం:** కేఎస్ఆర్‌టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం కోసం కేరళం ప్రభు త్వం ప్రవేశపెట్టిన 'ప్రియదర్శని' స్కీమ్ అమల ్లోకి వచ్చింది. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రి బిందు కృష్ణ (దీఅఅంబ ఖతీఅంష్ణఖు) సోమవారంనాడు స్వయంగా బస్సు ఎక్కి ప్రయాణం సాగించారు. ఈ సమయంలో ఆమెకు ఊహించని అనుభవం ఎదురయింది. బస్సు రద్దీగా ఉండటంతో అనుకోకుండా ఆమె తలపై, దుస్తులపై పాయసం ఒలికిపోయింది. దీంతో కొద్దిపాటి గందరగోళం నెలకొన్నప్పటీ మంత్రి సంయమనంతో వ్యవహరించి తన కార్యక్రమాన్ని కొనసాగించారు. కొల్లాం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మంత్రి బిందు కృష్ణ రద్దీగా ఉన్న బస్సులో ప్రయాణించారు. మంత్రికి శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రయాణికులకు పాయసం పంచారు. బస్సు రద్దీగా ఉండటం, పాయసం అందిస్తుండగా అది కదలడంతో పాత్రలోని పాయసం ఆమె తలపై, దుస్తులపై ఒలికింది. ఆమె వెంటనే తుడుచునే ప్రయత్నం చేయడంతో కార్యకర్తలు సహాయం చేయడం కనిపించింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి అనుగుణంగా 'ప్రియదర్శిని' పథకాన్ని ముఖ్యమంత్రి వీడి సతీశన్ చేతులమీదుగా సోమవారంనాడు ప్రారంభించింది. ఈ పథకం పేద, వర్కింగ్ మహిళలకు ఎంతో ప్రయోజనకారిగా ఉంటుందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని చెప్పారు. పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి సీపీ జాన్, ఎస్సీస ఎస్టీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి కేసీ తులసి, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనపై స్పందించిన కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**అహ్మదాబాద్ :** ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తు తుది దశలో ఉందని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. అంతర్జాతీయ దర్యాప్తు విధానాలను (ప్రోటోకాల్‌లను) కచ్చితంగా పాటిస్తూ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) త్వరలోనే తన తుది నివేదికను సమర్పించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఏఏఐబీ తుది నివేదిక కోసం తామంతా ఎదురు చూస్తున్నామని వెల్లడించారు. "ఎయిర్ ఇండియా ఘా×-171 విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తు తుది నివేదిక కోసం మేమంతా ఎదురుచూస్తున్నాం. ఏఏఐబీ ఈ దర్యాప్తు ప్రక్రియను అనవసరంగా వేగవంతం చేయాలని అనుకోవడం లేదు. అంతర్జాతీయ దర్యాప్తు విధానాలను (ప్రోటోకాల్‌ను) చాలా కచ్చితంగా పాటించాలనుకుంటోంది. ఇది అంతర్జాతీయ దర్యాప్తు విధానంలోని ఏ దశనూ విస్మరించట్లేదు. ఏఏఐబీ విమాన ప్రమాదం దర్యాప్తుపై చాలా క్షుణ్ణంగా దృష్టి సారిస్తోంది. అందుకే కాస్త సమయం తీసుకుంటోంది. అయితే ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనకు సంబంధించిన దర్యాప్తు చివరి దశలో ఉండడంతో




ఇటీవలే ఏఏఐబీ ఒక ప్రకటన విడుదల చేసింది. దర్యాప్తును పూర్తి చేసి, త్వరలోనే మాకు తుది నివేదికను ఏఏఐబీ సమర్పించవచ్చు."-- కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రివిమాన దుర్ఘటనలో 260 మంది మృతికాగా, గతేడాది జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా ఘా×-171 విమానం ప్రమాదానికి గురైంది. ఓ హాస్టల్ భవనంపై కుప్పకూలింది. ఈ ఘటనలో 229 మంది విమాన ప్రయాణికులు, 12 మంది సిబ్బంది, 19 మంది విద్యార్థులు సహా మొత్తం 260 మంది మరణించారు. ఈ ప్రమాదంలో విశ్వాస్ కుమార్ అనే వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. బాధిత కుటుంబాలకు టాటా గ్రూప్ పరిహారం ఇచ్చింది. ఈ ఘటనపై ఏఏఐబీ దర్యాప్తు చేస్తోంది. ప్రకటన రిలీజ్ చేసిన ఏఏఐబీఅయితే ఈ ఘటన జరిగి 2026 జూన్ 12 (శుక్రవారం) నాటికి ఏడాది పూర్తైంది. ఈ క్రమంలో అహ్మదాబాద్ విమాన దుర్ఘటన దర్యాప్తునకు సంబంధించి ఏఏఐబీ ఒక మధ్యంతర ప్రకటన రిలీజ్ చేసింది. ప్రమాదానికి అసలు కారణం తెలుసుకునేందు కు ఫ్లైట్ రికార్డర్ డేటా, ఇంజిన్ భాగాలు, ఇతర ఆధారాలను విశ్లేషిస్తున్నామని స్పష్టం చేసింది. ఇప్పటి వరకు దర్యాప్తులో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొంది. సేకరించిన సాక్ష్యాలు, పరిశీలన ఫలితాలను సమగ్రంగా, సమన్వయంతో విశ్లేషిస్తున్నట్లు తెలిపింది. గతేడాది కాలంగా దర్యాప్తు బృందం ప్రమాదానికి సంబంధించిన సాంకేతిక, నిర్వహణ, సంస్థాగత, మానవ కారకాలపై విస్తృతమైన పరిశీలన చేపట్టామని వివరించింది. సమగ్రమైన, స్వతంత్రమైన, నిష్పాక్షికమైన దర్యాప్తును నిర్వహించడానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పింది. అంతర్జా తీయ సమీక్షలు, సంప్రదింపు ప్రక్రియలు పూర్తైన తర్వాత విమాన ప్రమాదంపై తుది నివేదిక విడుదల చేస్తామని పేర్కొంది. 'దుర్ఘటనపై సమగ్రమైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తున్నాం'"విమాన వ్యవస్థలు, ఫ్లైట్ రికార్డర్ డేటా, ఇంజిన్ సంబంధిత భాగాలు, నిర్వహణ, కార్యకలాపాల రికార్డులు, అలాగే దర్యాప్తునకు సంబంధించిన ఇతర సాక్ష్యాల పరిశీలన, విశ్లేషణలో గణనీయమైన పురోగతి సాధించాం. సేకరించిన సాక్ష్యాధారాలు, వివిధ పరీక్షల ఫలితాలను ప్రస్తుతం సమగ్రంగా, ఏకీకృత పద్ధతిలో విశ్లేషిస్తున్నాం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటనపై సమగ్రమైన, స్వతంత్రమైన, నిష్పాక్షికమైన దర్యాప్తును నిర్వహించడానికి కట్టుబడి ఉన్నాం. అన్ని దర్యాప్తు కార్యకలాపాలు, ఐసీఏఓ (×జూూ) అనెక్స్ 13 కింద నిర్దేశించిన అవసరమైన అంతర్జాతీయ సమీక్ష, సంప్రదింపుల ప్రక్రియలు పూర్తైన తర్వాత తుది నివేదిక విడుదల చేస్తాం. విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారందరి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం. ఈ దుర్ఘటన వల్ల ప్రభావితమైన వారందరూ అనుభవిస్తున్న శాశ్వతమైన బాధను, నష్టాన్ని మేము అర్థం చేసుకోగలం" అని ఏఏఐబీ ప్రకటనలో తెలిపింది.


# ఇందిరాగాంధీ బతికుంటే బీజేపీని నిషేధించేవారు

**న్యూ ఢిల్లీ :** జైపూర్‌లో జరిగిన ఒక అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అశోక్ గెహ్లాట్ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో ఉన్న వాతావరణంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తన 50 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇలాంటి 'అత్యంత ప్రమాదకరమైన' వాతావరణాన్ని ఎప్పుడూ చూడలేదని ఆయన పేర్కొన్నారు. 'నేను పూర్తి బాధ్యతతో ఈ మాట చెబుతున్నాను.. దేశంలో ప్రస్తుత వాతావరణం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. దేశ ప్రజలు ఇప్పటికైనా మేల్కొనకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు అనుభవి ంచాల్సి వస్తుంది. అధికారంలో ఉన్నవారు ఉద్దేశపూర్వకంగా మతపరమైన ధ్రువీకరణకు పాల్పడుతున్నారు' అని గెహ్లాట్ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ ఒక్క ముస్లిం అభ్యర్థికి కూడా సీటు



ఇవ్వకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. 'దేశ ప్రజలకు చూపించడానికైనా కనీసం ఒక ఐదు సీట్లు ఇవ్వాల్సింది. కానీ తాము కేవలం 'ప్యూర్ హిందూత్వ పార్టీ' అని ప్రాజెక్ట్ చేసుకోవడమే వారి ఉద్దేశం. కేవలం హిందూత్వ మద్దతుదారుల ను రెచ్చగొట్టి పాలించాలనేదే వారి ఆలోచన. ఇందిరాగాంధీ లాంటి మహోన్నత నాయకురాలు నేడు బతికుంటే ఇలాంటి పార్టీపై నిషేధం విధించేవారు. కేవలం హిందువుల పేరుతోనే రాజకీయం చేయాలనుకుంటున్నారా?' అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్‌కు హిందువులంటే ద్వేషం: బీజేపీ కౌంటర్ అశోక్ గెహ్లాట్ వ్యాఖ్య లపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా తీవ్రస్థాం ఖలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి హిందువులు, హిందూత్వంపై ఉన్న ద్వేషాన్ని స్పష్టం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం హిందూత్వం అనేది ఒక జీవన విధానం. మరి దానిని ఇందిరాగాంధీ ఎందుకు నిషేధిస్తారు?' అని పూనావాలా ప్రశ్నించారు. గెహ్లాట్ వ్యాఖ్యల్లో కాంగ్రెస్ నాయకుల 'ఎమర్జెన్సీ మైండ్‌సెట్' కనిపిస్తోందని విమర్శించారు. 'కాంగ్రెవ్యాఖ్యల్లో కాంగ్రెస్ నాయకుల 'ఎమర్జెన్సీ స్ పార్టీ ఇప్పుడు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లా లేదు.. అది ఒక 'ఇండియన్ నేషనల్ ఖలీఫేట్' లా మారిపోయింది. అందుకే వారు దేశ వనరులపై మొదటి హక్కు ముస్లింలదే అంటారు. కాంగ్రెస్‌కు ముస్లింలు కావాలి, కానీ ఎవరైనా వారిని పాపాత్ములుగా చూస్తూ చర్యలు తీసుకోవాలని మాట్లాడుతున్నారు.' అని పూనావాలా మండిపడ్డారు.


## పాకిస్థాన్‌లో కూలిన శిక్షణ విమానం.. ఇద్దరు పైలట్లు మృతి




**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ వైమానిక దళాని కి చెందిన శిక్షణ విమానం కూలింది. ఖైబర్ ఫక్తున్‌క్వా ప్రావిన్సులోని మర్దాన్‌లో జరిగిన ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు మృతిచెందారు. రొటీన్ ట్రైనింగ్ మిషన్‌లో భాగంగా జరిగిన ఫ్లయింగ్ సెషన్ విషాదానికి దారి తీసింది. మృతులను పాక్ వైమానిక దళానికి చెందిన ఫ్లయిట్ లెఫ్టినెంట్ మొమహ్మద్ ఖాసిమ్ అబ్దుల్లా, పాక్ నేవీకి చెందిన లెఫ్టినెంట్ తాహా అబ్బాస్ గా గుర్తించారు. ఈ ప్రమాదం పట్ల దర్యాప్తునకు ఆదేశించినట్లు వైమానిక దళం పేర్కొన్నది. పైలట్ మృతుల పట్ల ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌తో పాటు వివిధ దళాలకు చెందిన చీఫ్‌లు సంతాపం ప్రకటించారు. పైలట్ల మృతి పట్ల దేశాధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా నివాళి అర్పించారు. వారం క్రితమే పాకిస్థాన్ ఆర్మీ ఏవియేషన్‌కు చెందిన ఎంఐ-17 హెలికాప్టర్.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముజఫరాబాద్ వద్ద సాంకేతిక లోపం వల్ల కూలిన విషయం తెలిసిందే. జూన్ 10వ తేదీన జరిగిన ఆ ఘటనలో 22 మంది సిబ్బంది మృతిచెందారు. ఆ ఘటన పట్ల కూడా దర్యాప్తునకు ఆదేశించారు. పాకిస్థాన్‌లో ఇటీల ఆ దేశ సైన్యానికి చెందిన హెలికాప్టర్లు, ఎయిర్‌క్రాఫ్ట్‌లు కూలాయి.

## అమెరికా, ఇరాన్ మధ్య డీల్‌ను స్వాగతించిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడనున్న విషయం తెలిసిందే. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి డీల్ కుదిరినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన మోదీ స్పందించారు. పశ్చిమాసియా సంక్షోభ పరిష్కారానికి ఇరాన్, అమెరికా మధ్య కుదిరిన అవగాహన ఒప్పందాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆ డీల్ అమలు వల్ల పశ్చిమాసియాలో శాంతి స్థాపన జరుగుతుందని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



ఎక్స్ అకౌంట్‌లో ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. పశ్చిమాసియా సంక్షోభం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆర్థిక సమస్యలు ఉత్పన్నమైనట్లు వెల్లడించారు. అనేక దేశాల్లో చాలా మంది ప్రాణాలు కూడా కోల్పోయినట్లు చెప్పారు. నిరంతర చర్చల ప్రక్రియ ద్వారా వాషింగ్టన్, టెహ్రాన్ తమ మధ్య ఉన్న విబేధాలను పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ సూచించారు.

# మేము ఎవరికీ బి-టీమ్ కాదు- అన్యాయంపై మాతోపాటు ప్రతి ఒక్కరూ పోరాడాలి

**జైపూర్ :** తమ వెనుక ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఉందన్న వాదనను కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఖండించారు. తాము ఎవరికీ బీ-టీమ్ కాదని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలపై నిరసన కార్య క్రమం చేపట్టేందుకు రాజస్థాన్ని జైపుర్‌కు వచ్చిన ఆయన, ప్రస్తుత విద్యా విధానం, యువత ఎదుర్కొంటున్న సమస్యలు, తమ పార్టీ భవిష్యత్తు తదతదిర అంశాలపై ఈటీవీ భారత్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రశ్న : జైపుర్‌లో పెద్ద ఎత్తున ధర్నా చేస్తున్నారు కదా? మీ ముఖ్యమైన డిమాండ్లు ఏమిటి? అభిజీత్




దీప్కే : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. ఇదే మా ప్రధానమైన డిమాండ్. ఆయన చర్యల వల్లే నీట్? అభ్యర్థులు బలవన్మరణానికి పాల్పడే పరిస్థితి వచ్చింది. నీట్, సీబీఎస్ఈ, ఎస్ఎస్‌సీ, జీడీసీ, యూటీ లాంటి పరీక్షలు రాసే కోటి మందికి పైగా విద్యార్థుల భవిష్యత్ దీని వల్ల తీవ్రంగా ప్రభావితం అయ్యింది. అందుకే దీనికంతటికీ ఎవరైనా నైతిక బాధ్యత వహించాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకుండా విద్యార్థులకు న్యాయం జరగదు. ఇందుకోసం మేము గతంలో దిల్లీలో భారీ నిరసన చేపట్టాం. ఇప్పుడు జైపుర్‌లో నిరసనలు చేస్తున్నాం. ప్రశ్న : కాక్రోచ్ జనతా పార్టీ అనేది ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్?)నకు 'బి-టీమ్?అని ప్రచారం జరుగుతోంది. దీనిపై మీరేమంటారు అభిజీత్ దీప్కే : కాక్రోచ్ జనతా పార్టీకి ఫలానా పార్టీ మద్దతు ఉందని అనడం అంటే అది మన దేశ యువతను అవమానించడమేనని నేను భావిస్తున్నాను. 2 కోట్ల మందికి పైగా ప్రజలు మాతో చేరారు. కానీ ఆప్‌నకు కనీసం 2 కోట్ల మంది కార్యకర్తలు కూడా లేరు. ఒకవేళ మేము ఆప్‌నకు బి-టీమ్ అయితే, ఆ రెండు కోట్ల మంది సీజేపీలో కాకుండా ఆప్‌లో చేరేవారు.

# నేలవిడిచి సాము చేస్తున్న ప్రాంతీయ పార్టీలు !

కాంగ్రెస్ నుంచి విడివడి ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు అన్నీ మళ్లీ కాంగ్రెస్‌లో విలీనం కావాలని, అప్పుడే బిజెపి వ్యతిరేక పోరాటం బలోపేతం అవుతుందని శివసేన ఎంపి సంజయ్ రౌత్ ఈ మధ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. తృణమూల్ కాంగ్రెస్, శరద్ పవార్ పార్టీలను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన ఎందుకు అన్నారో కానీ, బిజెపిని దెబ్బతీయాలంటే కాంగ్రెస్ బలోపేతం కావాలన్న ఉద్దేశ్యంతో అలా అని వుంటారు. రెండు పార్టీల వ్యవస్థ ఉండివుంటే ఇలాంటిదే జరుగుతుంది. ఇష్టమున్న పార్టీలు ఆ రెండు పార్టీల్లో చేరుతాయి. అది బిజెపి లేదా కాంగ్రెస్ కావచ్చు. కానీ భారత ప్రజాస్వామ్యంలో ప్రాంతాయ పార్టీల పాత్రను తక్కువగా అంచనావేయలేం. ఒకప్పుడు కాంగ్రెస్ ఏకఛత్రాధిపత్యంగా, నిరంకుశంగా చేస్తున్న పాలనకు వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలు పుట్టుకురావడం చూశాం. కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడి, దేశంలో కమ్యూనిజం అంతం కావడంతో ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు కొన్ని ప్రాంతీయ పార్టలు తమ ప్రభావం చూపుతున్నాయి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ నిరంకుశ పాలనపై ఎన్టీఆర్ తిరుగుబాటు చేశారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడి ఇప్పటికీ బలంగా నిలిచింది. ఇటీవల తమిళనాడులో ద్రవిడ పార్టీలపై యుద్ధం ప్రకటించిన టివికె పార్టీ ఏకంగా అధికారంలోకి వచ్చింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు మనుగడ సాగిస్తున్నాయి. ఆయా పార్టీలు కాంగ్రెస్‌లో విలీనం అయితే జరిగేది కాంగ్రెస్ బలోపేతం మాత్రమే. కాంగ్రెస్ దేశంలో కుటుంబ పాలన సాగిస్తున్న పార్టీ. అక్కడ సోనియా, రాహుల్, ప్రియాంకల పెత్తనం తప్ప ఇతరులకు అఇకారం ఉండదు. పేరుకే ఖర్గే జాతీయ పార్టీ అధ్యక్షుడు. ఆయన మాట కూడా చెట్టుబాటు కాదు. అలాంటి పార్టీలో ప్రాంతీయ పార్టీల విలీనం కావాలన్న ఆలోచన సరికాదు. దీంతో ఎలాంటి రాజకీయ ప్రయోజనం ఉండదు. అందువల్ల సంజయ్ రౌత్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం లేదు. ఇకపోతే కాంగ్రెస్ ముక్త భారత్ పిలుపునిచ్చిన మోడీ కూడా కాంగ్రెస్‌ను ఏమీ చేయలేక పోయారు. ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను కూడా బిజెపి ఏమీ చేయలేకపోతున్నది. దేశంలో ప్రజల ఆదరణ ఉన్నంత వరకు ఏ పార్టీ అయినా ఉంటుంది. బెంగాల్‌ను తీసుకుంటే ప్రాంతీయ పార్టీగా తృణమూల్ విఫలం అయ్యింది. ఒక ఆడబిడ్డ చేతిలో దేశ భద్రతకు భంగం ఏర్పడింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఓడిపోయిన కొద్దిరోజులకే చిన్నాభిన్నం అవుతోంది. ఇది స్వయంకృతంగా చూడాలి. అంతమాత్రాన కాంగ్రెస్‌లో విలీనం అయితే, భ్రష్టత్వం కాంగ్రెస్‌కు కూడా అంటుకుంటుంది. ఇకపోతే ఇండియా కూటమిలో ఉన్న పార్టీలు బలమైన వాణిని వినిపించడం లేదు. అందుకే ఎన్‌డిఎ వైఫల్యాలపై గట్టిగా పోరాడ లేకపోతున్నాయి. అధికారమే లక్ష్యంగా అన్ని పార్టీలు రాజకీయాలు నడుపుతున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచన చేయడం లేదు. దళితుల గురించి అన్ని పార్టీలు గొప్పలు చెబుతున్నా ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ పూర్తికాలం ముఖ్యమంత్రి అయిన దాఖలాలు లేవు. బెంగాల్లో గతంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ పరిపాలించినా అవకాశం దళితులకు దక్కలేదు. తమిళనాడులో డీఎంకే అధికారం కోల్పోయినప్పటికీ మరో ప్రాంతీయ పార్టీ అధికారం చేపట్టింది. కేరళలో అధికారం కోల్పోయాక ఇప్పుడు దేశంలో కమ్యూనిస్టు పార్టీలు క్రమంగా కనుమరుగయ్యే స్థితి కనబడు తున్నది. బిహార్‌లో ఆర్జేడీది అదే పరిస్థితి. ఒడిశాలో కూడా నవీన్ పట్నాయక్ బిజూ జనతాదళ్ అదే బాటలో ఉంది. ప్రాంతీయ పార్టీలు ప్రజల్లో బలంగా లేకపోవడం స్వార్థ చింతనతో పాలన చేయడం, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోక పోవడం వంటి కారణాలతో కనుమరుగు అవుతున్నాయి. ఉమ్మడి ఎపిలో, ఇప్పుడు విభజిత ఎపిలోతెలుగుదేశం పార్టీ ఇంకా గట్టిగా నిలబడి ఉందంటే అందుకు ప్రజల మద్దతు కారణమని చెప్పాలి. వైఎస్ జగన్ ప్రాంతీయ పార్టీని ప్రజలు నమ్మి ఓటేస్తే ఆయన దానిని నిలబెట్టుకోలేక పోయారు. టిడిపి, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ కూడా ఫక్తు కుటుంబ పార్టీలుగా మారాయి. అలాగే తెలంగాణలో బిఆర్ఎస్ కూడా కేవలం కుటుంబ పార్టీగా మారింది. ఇలాంటి పార్టీలను ప్రజలు దీర్ఘకాలం నమ్మరని గుర్తించాలి. ఈ స్థితిలో ప్రాంతీయపార్టీలు మారాలి. సమాజంలో అన్నివర్గాల ప్రజలను కలుపుకుని పోవాలి. ప్రజల ఎజెండాను తమ లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాలి. ప్రాంతీయ పార్టీలకు జాతీయ దృక్పథం ఉండాలి. ఆయా రాష్ట్రాల్లో పాలనలో భిన్నత్వం



కనిపించాలి. అభివృద్ధిని ఆలంబనగా చేసుకుని ముందుకు సగాలి. లేకుంటే ఆయా పార్టీలను ప్రజలు విసిరి అవత పారేస్తారు. బెంగాల్లో అదే జరిగింది.

దేశంలోని ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపిలకు భిన్నంగా పాలన సాగించాలి. ఆయా రాష్ట్రాలను అభివృద్ధిలో ముందు వరసలో నిలబెట్టాలి. జాతీయ పార్టీలకన్నా ప్రాంతీయ పార్టీలే నయమని నిరూపించాలి. ఈ ప్రయత్నంలో తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పాలనలో తనదైన ముద్ర వేశారు. దళితులు,గిరిజనలు, బిసిలను రాజకీయంగా ఎంచుకుని వారిని ముందుకు నడిపించారు. ఓ రకంగా ఆయన విప్లవం సాధించారనే చెప్పాలి. అలాగే ఓటు బ్యాంక్ రాజకీయాలకు పోకుండా అభివృద్ధి రాజకీయాలను చేస్తే ప్రజలు తప్పకుండా ప్రాంతీచయ పార్టీలను ఆదరిస్తూనే ఉంటారు. ఎందుకంటే కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులకు స్వేచ్ఛ ఉండదు. జాతీయ పార్టీ కనుక ఢిల్లీ ఆదేశాలను పాటించాల్సి ఉంటుంది. ఈ విషయంలో కాంగ్రెస్ ముందున్నది. చీమచిటుక్కుమన్నా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలకు చెప్పాల్సిందే. స్వతంత్ర నిర్ణయాలకు అక్కడ ఆస్కారం ఉండదు. ప్రాంతీయ పార్టీలు జాతీయ ప్రత్యామ్నాయంగా మారితేనే కాంగ్రెస్ , బిజెపిలకు కొంత చెక్ పడుతుంది.

# ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందం



## ట్రూత్ సోషల్ మీడియాలో ప్రకటించిన ట్రంప్

## ఒప్పందాన్ని స్వాగతించిన ప్రపంచ దేశాలు

**వాషింగ్టన్,జూన్15:** పశ్చిమాసియా ఉద్రిక్తతలకు తెర పడింది. అమెరికా-ఇరాన్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందం కుదిరింది. ఈ వారం చివర్లో దీనిపై సంతకాలు జరగనున్నాయి. మూడు నెలలకు పైగా సాగిన యుద్ధం ముగిసిపోవడంతో భారత్ సహా ప్రపంచదేశాలు హర్షం వ్యక్తంచేశాయి. ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తూ.. పశ్చిమాసియాలో సుస్థిర శాంతి నెలకొనాలని ఆకాంక్షించాయి. నెలల తరబడి ఉత్కంఠ రేపిన పశ్చిమాసియా ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కుదిరిన చరిత్రాత్మక శాంతి ఒప్పందాన్ని ప్రపంచ దేశాలు ఏకగ్రీవంగా స్వాగతించాయి. ప్రాంతీయ స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, వ్యూహాత్మక హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అంతర్జాతీయ ఆర్థిక రంగానికి ఊరటనిచ్చేందుకు ఈ ఒప్పందం ఒక అద్భుతమైన దౌత్యపరమైన మలుపు అని ప్రపంచ దేశాల నేతలు అభివర్ణించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ఈ చారిత్రాత్మక ఒప్పందానికి పాకిస్థాన్ ప్రధానంగా మధ్యవర్తిత్వం వహించగా.. ఖతార్, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ, ఫ్రాన్స్ దేశాలు దీనిపై హర్షం వ్యక్తం చేశాయి. ఈ ఒప్పందం పూర్తయినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికగా అధికారికంగా ప్రకటించారు. 'ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! ప్రపంచ నౌకలారా, మీ ఇంజన్లు స్టార్ట్ చేయండి. ఆయిల్ ప్రవహించనివ్వండి!' అని ట్రంప్ ఉత్సాహంగా ట్వీట్ చేశారు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం. ఈ డీల్‌తో హర్మూజ్ జలసంధిలో ఇకపై నౌకల రవాణా నిరాటంకంగా, స్వేచ్ఛగా జరుగుతుందని ఆశిస్తున్నాం. శాంతి, ప్రాంతీయ స్థిరత్వం కోసం చేపట్టే అన్ని చర్యలకు భారత్ ఎల్లప్పుడూ మద్దతిస్తుంది. ఈ పరిణామాలను స్ఫూర్తిగా తీసుకుని ఉక్రెయిన్-రష్యా కూడా శాంతి ప్రయత్నాలు చేయాలని ఆకాంక్షిస్తున్నాం అని మంత్రిత్వ శాఖల అంతర్గత సమావేశంలో భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ వెల్లడించారు. అమెరికా-ఇరాన్ మధ్య దౌత్యపరంగా చారిత్రక డీల్ జరగడం అభినందనీయం. ఈ పరిణామాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థ పునరుజ్జీవనానికి మార్గం సుగమం చేశాయి. పశ్చిమాసియా మరింత సురక్షితంగా ఉంటుంది. ఈ ఒప్పందాన్ని కృతనిశ్చయంతో అమలుచేయడం అత్యావశ్యకం అని జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ అభిప్రాయపడ్డారు. ఇరాన్-అమెరికా డీల్ శుభపరిణామం. ఈ ఒప్పందాన్ని వీలైనంత వేగంగా అమల్లోకి తీసుకురావాలి.

హర్మూజ్ జలసంధిని త్వరగా, భేషరతుగా తెరవాలి. ఎలాంటి ఆంక్షలు, టోల్స్ లేకుండా నౌకల రవాణాను పునరుద్ధరించాలి. అప్పుడే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలం. ఇరాన్ అణు, బాలిస్టిక్ క్షిపణులకు సంబంధించిన ఆందోళనలను కూడా ఈ డీల్ పరిష్కరించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అన్నారు. ఇరాన్-అమెరికా ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం. అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో పాటు డీల్ కోసం మధ్యవర్తిత్వం చేసిన దేశాలకు అభినందనలు. ఇప్పుడు అందరి దృష్టి ఈ ఒప్పందం అమలుపైనే ఉంది. హర్మూజ్‌ను శాశ్వతంగా తెరవడంతో పాటు నౌకల భద్రతకు సంబంధించిన సాంకేతిక అంశాల్లో మద్దతిచ్చేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. సుస్థిరశాంతికే మా ప్రథమ ప్రాధాన్యం. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండొద్దన్న మా వైఖరి ఇప్పటికీ స్థిరంగా ఉందని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తెలిపారు. ఈ ఒప్పందాన్ని యావత్ ప్రపంచం కోరుకుంది. ఈ పరిణామాలు పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వానికి మార్గం సుగమం చేస్తాయని ఆశిస్తున్నా. మరికొన్ని రోజుల్లో ఈ ఒప్పందంపై సంతకాలు జరగనున్న వేళ.. ప్రస్తుతానికి ఇరుపక్షాలు రెచ్చగొట్టే చర్యలకు దూరంగా ఉండాలని కోరుతున్నా. దీనికి మధ్యవర్తిత్వం వహించిన దేశాలకు అభినందనలు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా దౌత్య పరిష్కారాలకు మేం నిరంతరం మద్దతు ఇస్తాం తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ అభిప్రాయపడ్డారు.

# ఫ్యూచర్ సిటీ కోసం శరవేగంగా అడుగులు



## •సింగపూర్ కంపెనీకి

## మాస్టర్ ప్లాన్ బాధ్యతలు

**హైదరాబాద్,జూన్15:** ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి ఇటీవలఏ అక్కడ ఫ్యూచర్ సిటీ వెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. దీనికితోడు మాస్టర్ ప్లాన్ కూడా సిద్ధం చేస్తున్నారు. రానున్న ఆరేడేళ్లలో ఫ్యూచర్ సిటీని అందుబాటులోకి తీసుకుని రావడం లక్ష్యంగా శరవేగంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీనికితోడు కొన్న ప్రభుత్వ కార్యాలయాలను అక్కడికి తరలిస్తున్నట్లు వార్తలు వస్తున్నారు. ఇదే క్రమంలో ఫ్యూచటర్ సిటీ మాస్టర్ ప్లాన్ ఈ బాధ్యతలను సింగపూర్ కంపెనీకి ప్రభుత్వం అప్పగించినట్టు తెలుస్తున్నది. ఇందుకోసం గ్లోబల్ టెండర్లను పిలువగా.. ఆరు సంస్థలు టెండర్లలో పాల్గొన్నాయి. అందులో సింగపూర్‌కు చెందిన డీపీ ఆర్కిటెక్ట్స్ అనే సంస్థ లోయెస్ట్ బిడ్డర్‌గా నిలిచిందని సమాచారం.దీంతో ఆ సంస్థకే మాస్టర్ ప్లాన్ తయారీ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించినట్టు సమాచారం. 765 చదరపు కిలోమీటర్ల మేర ఫ్యూచర్ సిటీకి ఆ సంస్థ మాస్టర్ ప్లాన్ తయారు చేయనున్నది. 9 నెలల్లో మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసి ఇచ్చేలా సంస్థకు బాధ్యతలు అప్పగించినట్టు అధికారవర్గాలు చెబుతున్నాయి. తొలిదశలో భాగంగా 30 వేల ఎకరాలపై మాస్టర్ ఎ÷-లాన్‌ను సిద్ధం చేయనున్నారు. అందులో భాగంగా వేటికి ఎంత భూమి వినియోగించాలి.. మౌలికవసతుల అవసరాలు, అభివృద్ధి ప్రాధాన్యాలను ప్లాన్‌లో పొందుపరచ నున్నారు. మొత్తంగా 30 వేల ఎకరాల్లో 13 వేల ఎకరాలను మౌలికవసతులు, పారిశ్రామిక అవసరాల అభివృద్ధికి వాడుకోబోతున్నారు. డెవలప్‌మెంట్‌లో భాగంగా లైఫ్‌సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలుస్తున్నది. 13 వేల ఎకరాల్లో సింహభాగం లైఫ్‌సైన్సెస్‌కు కేటాయించనున్నారు. 4 వేల ఎకరాల్లో లైఫ్‌సైన్సెస్ హబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఆ తర్వాత 2,177 ఎకరాల్లోఎలక్ట్రానిక్స్ అండ్ అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌ను అభివృద్ధి చేస్తారని తెలుస్తున్నది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వెహికల్స్‌కు ట్రెండ్, డిమాండ్ పెరగడంతో దానికీ ప్రాధాన్యం ఇచ్చారు. ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎనర్జీ పార్క్ కోసం దాదాపు 2 వేల ఎకరాలు కేటాయించినట్టు తెలిసింది. ఏఐ సిటీ కోసం 400 ఎకరాలు, డేటా సెంటర్ హబ్ కోసం 310 ఎకరాలు, హెల్త్ సిటీకి 594 ఎకరాలు, ఎడ్యుకేషన్ అండ్ యూనివర్సిటీ డిస్ట్రిక్ట్ కోసం 255 ఎకరాల కేటాయింపులు చేసినట్టు చెబుతున్నారు. వాటితోపాటు రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌ల అభివృద్ధి కోసం 2,477 ఎకరాలను కేటాయించారు. మిక్స్‌యూజ్‌పర్పస్‌లో ఎంటర్‌టైన్‌మెంట్, స్పోర్ట్స్, ఫర్నీచర్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు కూడా భూములు కేటాయించినట్టు చెబుతున్నారు. ట్రాన్స్‌పోర్ట్ కారిడార్లు, యుటిలిటీ నెట్‌వర్క్స్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వాణిజ్య ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాంతాలను మాస్టర్ ప్లాన్‌లో పొందు పరచనున్నారు. ప్రస్తుతం ఎఫ్‌సీడీఏ ప్రాంతం వివిధ హద్దుల్లోకి వస్తున్నది. ఉత్తర భాగంలోని కొన్ని ప్రాంతాలు హెచ్‌ఎండీఏ, మధ్యభాగంలో హైదరా బాద్ ఫార్మా సిటీ ఏరియా ఉంటున్నది. దక్షిణ భాగం గ్రామీణ ప్రాంతాలే ఉన్నాయని చెబుతున్నారు. ప్లాన్ ప్రకారం సిటీ అభివృ ద్ధిపై సమగ్ర ప్రణాళికను పొందుపరుస్తారని అధికారులు చెబుతున్నారు.

## వర్షాలను కురిపించే నాగదేవుడు- శ్రీకృష్ణుడే నియమించిన వర్షాధిపతి ఆలయం ఎక్కడుందో తెలుసా?





సాధారణంగా మన పురాణాల ప్రకారం ఇంద్రుని వర్షాలకు అధిపతిగా భావిస్తారు. ఇంద్రుని అనుగ్రహం ఉంటేనే వర్షాలు బాగా కురుస్తాయని, పంటలు సమృద్ధిగా పండుతాయని విశ్వాసం. కానీ హిమాలయాల్లో మహాభారత కాలం నాటి పరాక్రమవంతుడైన వీరుని సాక్షాత్తు శ్రీకృష్ణుడే వర్షాలకు అధిపతిగా నియమించాడని చెబుతారు. ఆధ్యాత్మిక రహస్యాలు, ప్రకృతి సౌందర్యాలు మేళవింపుతో వెలసిన కమ్రూ నాగ్ ఆలయంలో ఈ వర్షాధిపతి నాగదేవుడు వెలసి ఉన్నాడు. ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**ఆధ్యాత్మికత ప్రకృతి అద్భుత సంగమం కమ్రూ నాగ్ ఆలయం!**

హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాకు చెందిన ఎత్తైన, రహస్యమైన కొండల మధ్య వెలసిన కమ్రూ నాగ్ ఆలయం దైవభక్తి, దైవ రహస్యం, ప్రకృతి యొక్క అద్భుత సంగమంగా పరిగణించబడుతుంది. సముద్ర మట్టానికి సుమారు 3334 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ ఆలయం, దట్టమైన దేవదారు అడవులు, పవిత్రమైన సరస్సు మధ్య వెలసి ఉంది. కొండల్లో, గుట్టలో అత్యంత ప్రయాసతో కూడిన ప్రయాణం చేసి ఈ ఆలయానికి చేరుకోవాల్సి ఉంటుంది. పర్వతారోహకులు, సాహసయాత్రలపై ఆసక్తి ఉన్నవారు ఎక్కువగా ఈ ఆలయాన్ని సందర్శిస్తుంటారు. ప్రశాంతతకు నిలయమైన ఈ ప్రదేశంలో కొంతకాలం, ధ్యానం తపస్సు చేసుకోవడానికి పలువురు ఆసక్తి చూపిస్తారు. ఈ ఆలయంలో వెలసిన దేవుణ్ణి వర్షాల దేవుడని అంటారు.

**వర్షాల దేవుడు**

కమ్రూ నాగ్ దేవుడిని హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాల దేవుడుగా పూజిస్తారు. వర్షాలు పడనప్పుడు లేదా కరువు లాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు, కమ్రూ నాగ్ దేవుడిని ప్రార్ధిస్తే ఆయన కృపతో వర్షాలు కురుస్తాయని స్థానికుల నమ్మకం. రైతులు ముఖ్యంగా ఈ దైవాన్ని తమ పంటల రక్షక దైవంగా భావించి పూజిస్తారు.

**పౌరాణిక నేపథ్యం**

వ్యాస మహర్షి రచించిన మహాభారతంలో ఈ ఆలయం ప్రస్తావన ఉంది. పౌరాణిక విశ్వాసం ప్రకారం కమ్రూ నాగ్ దేవుడు మహాభారత కాలం నాటి అత్యంత శక్తివంతమైన యక్ష యోధుడైన 'రత్నయక్ష' రూపమని అంటారు. మహాభారత యుద్ధ ఫలితాన్ని మార్చగలంతటి పరాక్రమవంతుడు ఈ దేవుడని విశ్వాసం. శ్రీకృష్ణుడు ఆయన శక్తిని, తపస్సును చూసి ఆయనను దేవతా రూపంలో ప్రతిష్ఠించారని, తదనంతర కాలంలో ఆయన నాగదేవతగా, వర్షాల దేవుడిగా ప్రసిద్ధి చెందారని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**ఆలయ విశేషాలు**

గర్భాలయంలో వెలసిన కమ్రూ నాగ్ దేవుడు లోహ విగ్రహంగా వెలసి పూజలందుకుంటున్నాడు. కమ్రూ నాగ్ దేవుడు రాజసం ఉట్టిపడే ఆసనంపై కొలువై కనిపిస్తారు. స్థానిక నమ్మకం ప్రకారం కమ్రూ నాగ్ స్వ రూపం శక్తి, న్యాయం, రక్షణ, సమృద్ధికి ప్రతీకగా భావిస్తారు. భక్తిశ్రద్ధలతో కమ్రూ నాగ్ దేవుని పూజిస్తే, ఆ పూజలు తప్పకుండా ఫలిస్తాయని విశ్వాసం. అంతేకాదు కమ్రూ నాగ్ దేవుడు భక్తుల ప్రార్ధనలు ఖచ్చితంగా ఆలకిస్తారని, అన్యాయం చేసేవారిని శిక్షిస్తారని భక్తులు నమ్ముతారు.

**రహస్యాల నిలయం – కమ్రూ నాగ్ సరస్సు**

ఈ ఆలయంలోని కమ్రూ నాగ్ సరస్సు ఎన్నో రహస్యాలు నిలయం. శతాబ్దాలుగా భక్తులు ఇక్కడ బంగారం, వెండి, ఆభరణాలు, నాణేలు, ధనం సమర్పిస్తూ వస్తున్నారు. ఇదంతా దేవుని ఆస్తి అని, దీనిని సరస్సు నుంచి బయటకు తీయడం అరిష్టమని నమ్ముతారు. జానపద కథల ప్రకారం, ఈ సరస్సు లోపల నేటికీ కోట్ల విలువైన నిధి దాగి ఉందని విశ్వసిస్తారు. అయితే ఆ నిధిని బయటకు తీయడానికి కానీ, స్వాధీనం చేసుకోవడానికి కానీ ఇప్పటివరకు ఎవరూ సాహసించలేదు.

**వార్షిక ఉత్సవం**

ప్రతి సంవత్సరం జూన్ నెలలో ఇక్కడ భారీ మేళా పేరిట ఒక జాతర నిర్వహిస్తారు. దీనికి హిమాచల్ రాష్ట్రంతో పాటు దూరప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ జాతర సందర్భంగా ఢోలు, నగారాల ధ్వనులతో, దేవతా రథాలు, సాంప్రదాయ నృత్యాలు భక్తిభావంతో ఇక్కడి వాతావరణమంతా దివ్యంగా మారుతుంది. ఆ సమయంలో భక్తులు అనిర్వచనీయమైన అనుభూతికి లోనవుతారు. దట్టమైన మేఘాలు, పర్వతాల మధ్య ఉన్న ఈ ప్రదేశం సాక్షాత్తూ ఆ దేవ దేవుడే ఇక్కడ నివసిస్తున్నాడా అనే అనుభూతిని కలిగిస్తుంది.

**ప్రాచీన సంస్కృతికి సజీవ సాక్ష్యం**

కమ్రూ నాగ్ ఆలయం కేవలం ఒక పుణ్యక్షేత్రం మాత్రమే కాదు, హిమాచల్ యొక్క ప్రాచీన దేవతా సంస్కృతికి, లోక విశ్వాసానికి, సనాతన సంప్రదాయానికి సజీవ ప్రతీక. ఇక్కడికి వచ్చే ప్రతి భక్తుడు ప్రకృతి సౌందర్యాన్ని దర్శించిన మధురానుభూతిని, భక్తి విశ్వాసాలను, అంతుచిక్కని రహస్యాలకు సంబంధించిన అద్భుతమైన అనుభూతిని తనతో తీసుకు వెళ్తాడు. మనం కూడా కమ్రూ నాగ్ ఆలయాన్ని సందర్శించి వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రార్థిద్దాం. జై కమ్రూ నాగ్ దేవ్

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు

## మోయలేని రుణభారం నుంచి విముక్తి కావాలా? కుజగ్రహ పూజలో దాగిన రహస్యం ఇదే!





కుజుడు అంటే అంగారకుడు నవగ్రహాల్లో అతిపెద్ద గ్రహం. జ్యోతిష్య శాస్త్రవేత్తలు ఈ గ్రహాన్నే అరుణ గ్రహమని కూడా అంటారు. భరించలేని ఆర్థిక సమస్యలు, రుణబాధలు ఉన్నప్పుడు కుజునికి సంబంధించిన పరిహారాలు పాటించడం వల్ల రుణ విమోచనం కలుగుతుందని శాస్త్రం చెబుతోంది. ఈ సందర్భంగా రుణ విమోచన కోసం కుజ గ్రహాన్ని ఏ విధంగా పూజించాలి? ఏ సమయంలో పూజించాలి తదితర వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**మోయలేని భారం – రుణ భారం**

ప్రస్తుత కాలంలో ఆదాయానికి ఖర్చులకు పొంతన ఉండటం లేదు. ఎంత కృషి చేసినా అవసరాలకు సరిపడా ధనం లభించక అప్పులు చేసే వారు కొందరైతే, ఆడంబరాలకు పోయి అప్పులు చేసే వారు మరికొందరు. ఏది ఏమైనా అప్పు చేసేటప్పుడు బాగానే ఉంటుంది కానీ తిరిగి చూసేసరికి వడ్డీ పెరిగిపోయి మోయలేని భారంగా మారుతుంది. ఈ సందర్భంగా అసలు ఋణం అంటే ఏమిటో చూద్దాం.

**ఇవి కూడా తీరని రుణాలే!**

సాధారణంగా అందరికీ ఉన్న సమస్య ఋణ బాధలు. కేవలం డబ్బు అప్పు సమస్య మాత్రమే కాదు శత్రువుల నుంచి భయం, అనారోగ్యం, ఎప్పుడు ఏదో ఒక మానసిక మైన సమస్యతో బాధపడటం, తరచుగా అవమానాలు ఎదుర్కోవడం, చేసిన కష్టానికి గుర్తింపు లేక పోవడం ఇవన్నీ కూడా ఋణ బాధల కిందకే వస్తాయి. ఈ బాధల నుంచి విముక్తి పొందడానికి శాస్త్ర సమ్మతమైన కొన్ని పరిష్కారాలు ఉన్నాయి. సంపూర్ణ విశ్వాసంతో, నమ్మకంతో ఈ పరిహారాలు పాటిస్తే రుణ ఈ బాధల నుంచి ఖచ్చితంగా పరిష్కారం లభిస్తుంది. కుజ గ్రహంసాధారణంగా ఇటువంటి ఋణ బాధలు తొలగడానికి కుజ గ్రహ పూజలు చేయడం పరిపాటి. చాలామంది రుణ బాధలు తొలగడానికి కుజ గ్రహానికి అధిష్టాన దేవత అయిన సుబ్రమణ్య స్వామిని కూడా ఆరాధిస్తారు. అయితే కుజ గ్రహాన్నే ఎందుకు ఆరాధించాలి? వేరే గ్రహం పేరు ఎందుకు చెప్పరు. అంటే, కుజుడు మోక్ష కారకుడు. మోక్షానికి మార్గం చూపించేవాడు. మోక్షాన్ని సిద్ధింపజేసే వాడు కుజుడు. మనకు ఉన్న రుణ బాధల నుంచి ఉపశమనం పొందాలంటే కుజ గ్రహాన్ని, ఆ కుజునికి అధిష్టాన దేవత అయిన సుబ్రహ్మణ్య స్వామిని ప్రసన్నం చేసుకోవడం ముఖ్యం. అదెలాగో చూద్దాం.

సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన

సుబ్రహ్మణ్య స్వామి జ్ఞానానికి కారకుడు. జ్ఞానం పొందిన వారు అన్నిటి నుంచి విముక్తి మార్గం పొందుతాడు. సుబ్రహ్మణ్య స్వామిని మంగళవారం నాడు భక్తి గా పూజిస్తే అద్భుతమైన ఫలితం పొందవచ్చు.

**రుణ బాధలు పోగొట్టే మంగళవారం పూజ**

ఋణ బాధలు ఏవైనా కావచ్చు, ఈ సమస్యలతో బాధపడే వారు ప్రతి మంగళవారం రోజు ఉదయాన్నే తలస్నానం చేసి ఎరుపు రంగు వస్త్రాలు ధరించాలి. ఎరుపు రంగు కుంకుమ నుదుట బొట్టుగా ధరించాలి. సుబ్రమణ్య స్వామి చిత్రపటాన్ని గంధం కుంకుతో అలంకరించాలి. కేవలం ఎరుపు రంగు పుష్పాలతో సుబ్రమణ్య స్వామిని అలంకరించాలి. సుబ్రహ్మణ్యుడు షణ్ముఖుడు ఒకటే కనుక ఒక మట్టి ప్రమిదలో ఆరు వత్తులు విడివిడిగా వేసి ఆవరంగు వస్త్రాలు ధరించాలి. ఎరుపు రంగు నేతితో దీపాన్ని వెలిగించాలి. ధూపం వేయాలి.

**మంత్ర జపంతో సిద్ధించే అభీష్టం**

"ఓం శం శరవణభవ" అనే మూల మంత్రాన్ని 108 సార్లు పఠిస్తూ, పసుపు కలిపిన అక్షింతలతో స్వామిని అర్చించాలి. తరువాత "విమోచన అంగారక స్తోత్రం" పఠించాలి.

**ఈ నైవేద్యం ప్రీతికరం**

పూజ పూర్తయిన అనంతరం బెల్లం కానీ, స్వామికి ప్రీతికరమైన బెల్లం పాయసం కానీ నివేదించాలి. మంగళవారం నాడు సుబ్రహ్మణ్య స్వామికి బెల్లం పాయసం నివేదన చేసి ఆ ప్రసాదాన్ని భక్తిగా స్వీకరిస్తే త్వరగా ఫలితం దక్కుతుందని శాస్త్రం చెబుతోంది.

**ఆలయంలో ఇలా పూజ చేయాలి**

ఇంట్లో పూజ పూర్తయ్యాక సమీపంలోని నవగ్రహాలున్న ఆలయానికి వెళ్లి కుజ గ్రహానికి దానిమ్మ పండు రసంతో అభిషేకం జరిపించాలి. స్వామికి ఎరుపు రంగు వస్త్రం, ఎర్ర చందనం, ఎరుపు రంగు పువ్వులు సమర్పించాలి. నవగ్రహాలకు 9 ప్రదక్షిణాలు చేయాలి. ఈ విధంగా మంగళవారం రోజు మొదలు పెట్టి ఒక ఆరు రోజులు చేయాలి. తర్వాత ప్రతి మంగళవారం రోజు మటుకు ఇదే విధంగా తలస్నానం చేసి, సుబ్రహ్మణ్య స్వామికి పూజ చేసి గుడికి వెళ్లి నవగ్రహ ప్రదక్షిణాలు చేయాలి.

ఈ నియమాలు తప్పనిసరి

రుణ విమోచనం కోసం ఆచరించే ఈ అంగారక పూజలో భక్తి శ్రద్ధలతో పాటు మరికొన్ని నియమాలు కూడా పాటించాలి. పూజ పూర్తయ్యే వరకు ఉపవాసం ఉండాలి. మంగళవారం రోజు మాంసం తినకూడదు. మద్యం సేవించకూడదు. వీలైతే ఏక భుక్తం పాటిస్తే మంచిది. బ్రహ్మచర్యం తప్పనిసరి.

**సత్వర ఫలితాల కోసం ఇలా చేయాలి**

త్వరగా మంచి ఫలితం రావాలనుకునే వారు, వారి వీలును బట్టి 41 రోజుల పాటు మండల పూజ చేసుకోవచ్చు. అంటే 41 రోజుల పాటు సుబ్రహ్మణ్య స్వామిని, అంగారకుని శ్రద్ధగా పూజించాలి. సమయం కుదరని వారు, వీలు లేని వారు ప్రతి మంగళవారం చేసుకోవచ్చు. భక్తి శ్రద్ధలతో రంగు వస్త్రాలు ధరించాలి. ఎరుపు రంగు అంగారక పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ ఆచరిస్తే చాలు ముందుగా ఆర్థిక పరిస్థితి చక్కబడటం మొదలవుతుంది. క్రమేణా రుణ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అన్ని ఋణ బాధల నుంచి విముక్తి లభిస్తుంది. ఆదాయంలో కూడా పెరుగుదల ఉండే అవకాశం లభిస్తుంది.

**ఓం శ్రీ సుబ్రహ్మణ్య స్వామినే నమః ఓం అంగారక దేవాయ నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది ఎగా మీ వ్యక్తిగత విషయం.

## బహుభాషా నైపుణ్యంతో మెదడుకు మేలు - అందుకే పిల్లలకు ఎక్కువ భాషలు నేర్పించాలట!



అప్పుడప్పుడే మాటలు నేర్చుకొంటున్న చిన్నారులు స్కూల్లో చేరే వరకు కుటుంబ సభ్యుల మధ్యే ఉంటారు. దీంతో పేరెంట్స్, ఇంట్లో వాళ్లు ఏ భాష మాట్లాడితే దాన్నే అనుకరిస్తుంటారు. స్కూల్?కు వెళ్లడం మొదలు పెట్టిన తర్వాత హిందీ, ఇంగ్లీషు వంటి భాషలు సైతం తమ సిలబస్‌లో భాగంగా నేర్చుకొంటారు. ఈ క్రమంలో కొందరు తాము నేర్చుకొన్న భాషల్లో రాయడం, చదవడం వరకు మాత్రమే పరిమితం అవుతారు. ఇంకొందరు వాటిలో అనర్గళంగా మాట్లాడే నైపుణ్యాల్ని సంపాదించగలుగుతారు. ఇలా బహుళభాషాలు మాట్లాడగలిగే చిన్నారుల్లో, మెదడు చాలా చురుగ్గా పనిచేయడంతో పాటు జ్ఞాపకశక్తీ పెరుగుతుందంటున్నారు నిపుణులు. మరి, ఎక్కువ భాషలు నేర్చుకోవడం వల్ల చిన్నారులకు కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకు మల్టీటాస్కింగ్! : ఈ తరం చిన్నారులు ఎంతో చురుగ్గా ఉంటున్నారు. చిన్నవయసులోనే ఎన్నో కొత్త విషయాలను నేర్చుకొంటున్నారు. ఓ వైపు చదువుకొంటూనే, మరో వైపు తమకు నచ్చిన వ్యాపకాల్లో రాణిస్తున్నారు. అయితే, సాధారణ చిన్నారులతో పోలిస్తే, ఎక్కువ భాషలు నేర్చుకొన్న పిల్లలు మరింత చురుగ్గా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో మనం ఏ భాషలో ప్రశ్న సంధిస్తే తిరిగి అదే భాషలో సమాధానమివ్వగల సామర్థ్యం వారికి ఉంటుందట. ఒకే సమయంలో వేర్వేరు భాషల్లో మాట్లాడినప్పటికీ దానికి తగిన విధంగా వారు మారిపోగలరని పేర్కొంటున్నారు. దీన్నే ఇంగ్లిష్‌లో 'జగ్లింగ్ స్కిల్స్' (జీబస్త్రస్త్రశ్రీఅఅస్త్ర ంఎఅశ్రీశ్రీం) అని పిలుస్తారు. ఇలాంటి వారికి మల్టీ టాస్కింగ్ స్కిల్స్ ఎక్కువగా ఉంటాయట. అంతే కాదు, చిన్నారుల దృష్టిని మరల్చాలని ఇతరులు ప్రయత్నం చేసినప్పటికీ అది సఫలం కాదట. ఇలాంటి పిల్లలు భవిష్యత్తులో మల్టీ మారతారని తెలియజేస్తున్నారు. అంతేకాదు, వెంట వెంటనే విభిన్నమైన పనులు చేయడంలోనూ నేర్పరులుగా రాణిస్తారని వివరిస్తున్నారు. ఎక్కువ భాషలు నేర్చుకొన్న చిన్నారుల్లో ఒకే సమయంలో రెండు పనుల్ని చేయగలిగే సామర్థ్యం పెరుగుతుందని పలు అధ్యయనాల్లో తేలింది.మెదడు చురుగ్గా : భాషలు పనిచేయడానికి సంబంధం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఎలాగంటే, ఒకటి కంటే ఎక్కువ భాషలు నేర్చుకొన్నప్పుడు వాటికి సంబంధించిన పదజాలమంతా బ్రెయిన్?లో నిక్షిప్తమై ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచుతుందట. అంతేకాదు, ఏ భాషనైతే మాట్లాడు తున్నామో, దానికి సంబంధించిన పదజాలాన్ని మాత్రమే ఎంచుకొనేలా మెదడు వేగంగా స్పందిస్తుందని అంటున్నారు. ఇలా మెదడుకు చురుకుదనం అలవాటవుతుందట. దీనికి సంబంధించి నిర్వహించిన వివిధ పోటీల్లో ఒకే భాషపై పట్టున్న వారి కంటే రెండు కంటే ఎక్కువ భాషలు మాట్లాడగలిగే వారు చాలా చురుగ్గా ఉన్నట్లు కొన్ని పరిశోధనల్లో గుర్తించాత్రణ : పిల్లలకు సంతోషమొచ్చినా, కోపమొచ్చినా వారిని నియంత్రించడం కష్టం. కానీ, ఒకటి కంటే ఎక్కువ భాషలు తెలిసిన చిన్నారులు మాత్రం తమ భావోద్వేగాలను తామే నియంత్రించుకునే అవకాశం ఎక్కువగా ఎలాగంటే, ఎక్కువ భాషలు తెలిసిన పిల్లలు ఒక భాషలో మాట్లాడుతున్నప్పుడు దానికి సంబంధించిన పదాలను మాత్రమే చెందిన పదాలు రాకుండా జాగ్రత్త పడతారు. ఈ క్రమంలో ఎలాగైతే ఇతర భాషా పదాలు రాకుండా తమని తాము నియంత్రించుకొంటారో, అలాగే భావోద్వేగాల విషయంలోనూ ప్రవర్తిస్తారని పలు అధ్యయనాల్లో తేలింది. అలాగే వీరిలో ఏకాగ్రత కూడా ఎక్కువగా ఉంటుందట. ఎలాంటి కష్టమైన పనైనా సరే పూర్తి దృష్టి దాని పైనే పెట్టగలరట. అంతేకాదు, తాము అనుకొన్న దాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో ఉండడం బహు భాషా ప్రావీణ్యం ఉన్న చిన్నారుల నైజం. పైగా తాము చేసే పని వినూత్నంగా ఉండాలనీ అనుకుంటారట.

## ఆహారంలో వీటిని చేర్చుకుంటే మేలంటున్న నిపుణులు!



సీజన్ మారిందంటే మొదట ప్రభావం పడేది శిరోజాలపైనే! ఇలాంటప్పుడు జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం, రాలిపోవడం లాంటి సమస్యలు ఎదురవుతాయి. అయితే, కొన్ని ఆహార పదార్థాలు ఈ విషయంలో మనకు సాయపడతాయని తెలుసా? వాటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జుట్టు సమస్యలు తీవ్రం కాకుండా కాపాడతాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పసుపు : ఇందులో ఉండే కర్?క్యుమిన్ ఇన్‌ఫ్లమేషన్‌ని తగ్గిస్తాయంటున్నారు నిపుణులు. కుదుళ్లు బలంగా ఉండేలా చేస్తుందట. ఈ క్రమంలో కురులు ఆరోగ్యంగా ఉండాలని కొబ్బరినూనె ఎలా రాసుకుంటామో.. అలాగే, పసుపు ను కూడా ఉపయోగించాలని సూచిస్తున్నారు. ఇందులోని ఆరోగ్యకరమైన కొవ్వులు, లారిక్ యాసిడ్ కురులను దృఢంగా చేస్తాయని సూచిస్తున్నారు.అవిసెలు : ఇవి తిన్నా, నానబెట్టి కురులకు పెట్టినా మంచిదే! రోజూ మాత్రం ఓ స్పూను తప్పక తినాలంటున్నారు నిపుణులు. వీటిలోని ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు మాడుకి మేలు చేస్తాయని చెబుతున్నారు. ఒత్తిడి కారణంగా ఊడే జుట్టుకీ అడ్డుకట్ట వేయగలవని సూచిస్తున్నారు. ఈ క్రమంలో అవిసె గింజలలో లిగ్నాన్ అనే ఒక రకమైన యాంటీ ఆక్సిడెంట్ ఉంటుందనిపేర్కొంది. లిగ్నాన్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి బాగా పనిచేస్తుందని తెలిపింది.వృద్ధాప్య ఛాయలు ముడతల్ని అడ్డుకోవడమెలా? – నిపుణులు సూచిస్తున్న టిప్స్ ఇవీ! ఉల్లిపాయలు : చాలామంది కూరలు, పులుసుల్లోని ఉల్లిపాయలను పక్కన పెట్టేస్తుంటారు. అలా చేయవద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే, ఇవి కురులకు మేలు చేస్తాయని చెబుతున్నారు. ఈ క్రమంలో ఉల్లిపాయలో ఉండే పోషకాలు జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు కురులను ఆరోగ్యంగా ఉంచటంతో పాటు జుట్టును ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హాని నుంచి కూడా రక్షిస్తాయని ప్రచురించింది.
గ్రీన్ టీ : చాలామంది ఉదయం లేవగానే టీ లేదా కాఫీ తాగడం అలవాటుగా ఉంటుంది. వీటికి బదులుగా గ్రీన్ టీకి మారమంటున్నారు నిపుణులు. ఎందుకంటే, ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు కురుల ఆరోగ్యానికి సాయపడుతాయని తెలియజేస్తున్నారు. గ్రీన్ టీ ఆకులలో ఫ్లేవనాయిడ్లు ఉంటాయని, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిం చడంలో సహాయపడతాయని లు : తింటుంటారు చాలామం ది. వీటికి బదులుగా నట్స్ తీసుకోమం టున్నారు నిపుదకు దృఢంగా చేసి, రాలిపోకుండా సాయపడ తాయని పేర్కొంటున్నారు. ఆకుకూరలు : వీటిల్లో ఐరన్, ఫొలేట్, విటమిన్లు మెండుగా ఉంటాయంటున్నారు నిపుణులు. వీటినీ వారంలో రెండు మూడు సార్లయినా తప్పక తీసుకోవాలని సూచిస్తున్నారు. మామూలుగా అడపాదడపా కురులు రాలిపోతుంటాయి. కానీ, విపరీతంగా జుట్టు రాలిపోతుంటే ఎవరికైనా బాధగా ఉంటుంది.

# దేశ సుస్థిరాభివృద్ధిలో వలసదారుల ఆర్థిక లావాదేవీలు

## (16 జూన్ "అంతర్జాతీయ కుటుంబ చెల్లింపుల దినోత్సవం" సందర్భంగా)

మన తెలుగు రాష్ట్రాల్లో ఎందరో కార్మిక శ్రామిక వర్గాలు అప్పుల భారాన్ని తగ్గించుకోవడ్నికి, తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవడానికి, తమ స్వగ్రామంలో ఇల్లు కట్టుకోవడానికి దుబాయ్, సౌథీ అరేబియా లాంటి దేశాలకు కన్నీటి ధారలతో వలస వెళ్లడం చూస్తున్నాం. అదే విధంగా ఉన్నత విద్యార్హతలను కలిగిన యువత ఉన్నత ఉద్యోగాల వేటలో విదేశాలకు వలస వెళ్లడం కూడా జరుగుతుంది. ఇలాంటి వలసదారులు తాము కష్టపడి సంపాదించిన ధనాన్ని తమ ఊళ్లల్లో స్థిరపడిన కుటుంబ సభ్యులకు పంపడం ద్వారా ఆయా కుటుంబాల్లో ఆహార భద్రత, ఆరోగ్య పరిరక్షణ, పిల్లల విద్య, గృహ నిర్మాణాలు, అప్పులు తీర్చడం, కుటుంబ సమగ్రాభివృద్ధి జరగడం లాంటివి తరుచుగా చూస్తున్నాం. ఇలా విదేశాల్లో లేదా స్వదేశంలో ఇతర ప్రాంతాలకు జీవనోపాధులను వెతు క్కుంటూ వలసలు వెళ్లిన అభాగ్యుల శ్రమ తమ కుటుంబాలకు ఆశా దీపాలుగా పని చేస్తున్నాయి.

**అంతర్జాతీయ కుటుంబ చెల్లింపుల దినోత్సవం-2026 ఇతివృత్తం:**

వలసలు వెళ్లి సంపాదించిన డబ్బును తమ స్వంత ఊళ్లల్లో ఉన్న కుటుంబాలకు పంపించంతో ఆయా కుటుంబాలు ఆనంద ఆయురారోగ్యాలతో గడపడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట జూన్ 16న "అంతర్జాతీయ కుటుంబ చెల్లింపుల దినోత్సవం" లేదా "ఇంటర్నెషనల్ ఫ్యామిలీ రెమిటెన్సెస్ డే"ను ఘనంగా జరుగుపుకోవడం గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్నది. ఈ దినోత్సవ వేదికగా వలసదారుల శ్రమను గుర్తించడం, వారికి ప్రభుత్వ చేయూతను ఇవ్వడం, వలసదారుల యోగక్షేమాలను చూసుకోవడం, ఆర్థిక ప్రగతిలో వారి పాత్రను అవగాహన పర్చడం లాంటివి జరగాలి. 2026 అంతర్జాతీయ కుటుంబ చెల్లింపుల దినోత్సవం ఇతి వృత్తంగా "చెల్లింపులు జీవనాధారం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. వలసదారులు తమ స్వదేశీ కుటుంబాలకు పంపించే చిన్న మొత్తం డబ్బులను పంపినప్పటికీ ఆ మొత్తం ఆయా కుటుంబాలు మెరుగైన జీవితాలను గడపడానికి ఉపకరిస్తున్నాయి. గత దశాబ్ద కాలంలో దాదాపు 5 ట్రిలియన్ డాలర్ల వలసదారుల చెల్లింపులు తమ కుటుంబాలకు చేరడం గమనించారు. 2030 నాటి ఈ చెల్లింపులు అదనంగా దాదాపు 4.4 ట్రిలియన్లు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.

**ఒక బిలియన్ వలసదారులు - 500 బిలియన్ల చెల్లింపులు:**

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం నేడు ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ వలసదారులు 500 బిలియన్ డాలర్ల సంపాదనను తమ కుటుంబాలకు పంపించడం, ఆ కుటుంబాల్లో పేదరికం తగ్గుతూ, వారి జీవన ప్రమాణాలు పెరగడం జరుగుతోందని గమనించారు. ఈ వలసదారుల్లో 2.58 బిలియన్ల అంతర్జాతీయ వలసదారులు, 760 మిలియన్ల స్వదేశీ వలసదారులు ఉన్నారు. వలసదారులు పంపించే డబ్బు అధికంగా గ్రామీణ కుటుంబాల ఉన్నతికి ఉపయోగపడుతున్నాయి. మెక్సికో, చైనా, ఇండియా లాంటి దేశాల్లో వలసదారులు తమ కుటుంబాలకు పంపిస్తున్న చెల్లింపులు అధికంగా ఉన్నాయని తెలుస్తున్నది. వలసదారులు పంపించే ధనంతో దాదాపు 800 మిలియన్ల కుటుంబ సభ్యులు లబ్ధి పొందుతున్నారు. పిల్లల విద్య, పేదరిక నిర్మూలన, కుటుంబ ఆరోగ్యం, పోషకాహారం, గృహ నిర్మాణాలు, కుటుంబాలకు నిలకడ రావడం, అప్పులు తీరడం, అవకాశాలు మెరుగుపడడం, గ్రామీణ అభివృద్ధికి ఊతం ఇవ్వడం ఆర్థిక అసమానతలు తగ్గడం దీర్ఘకాలిక ప్రయోజనాలు కలగడం, కుటుంబ ఆర్థిక స్థితులు బలపడడానికి ఉపయోగపడుతూ ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడానికి ఎంతగానో తోడ్పడుతున్నాయి. తమ కుటుంబాలను, స్వగ్రామాలను, పిల్లల్ని వదిలి పొట్ట చేత పట్టుకొని విదేశాలకు లేదా తమ దేశంలో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఆభాగ్యులు ఒంటి పూట తింటూ, అనారోగ్యకర వాతావరణంలో సహితం జీవిస్తూ, తమ పిల్లల బంగారు భవితను స్వప్నిస్తూ, సంపాదించిన ధనాన్ని తమ స్వదేశంలో ఉన్న కుటుంబాలకు పంపించడా ద్వారా దేశాభివృద్ధిలో ఎంతగానో దోహదపడుతున్నారని గమనిస్తూ, వారి సేవలను కొనియాడుదాం, వారి కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉంటూ సహకరిద్దాం. డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037.

## కర్మలతో మనశ్శాంతి

ఓటమిని అంగీకరించడం సులభం
ఓటమిని సవాలు చేయడం సాహసంతో
గెలుపు దాకా పోరాడడం ధీరుల లక్షణం !

ధనం, ప్రేమ, గౌరవం, గృహం, లోకం..
ఇవన్నీ ఒక రోజు మనల్ని వదిలేస్తాయి
మన కర్మలే మనకు కీర్తిని మిగుల్చుతాయి !

మనకు రావలసింది పరుగున వస్తుంది
మనది కానిది ఏం చేసినా మనకు దక్కదు
వచ్చిన దానితో ఆనంద పడడమే జీవితం !

మంచి కర్మలతో శాంతి జత కడుతుంది
సత్కర్మలు శాంతిని తోడ్కొని వస్తాయి
చెడు చేష్టలు అశాంతికి ఆజ్యం పోస్తాయి !

సంపద ఉంటే సంబంధాలు పలుచన
సంబంధాల వెంట పడితే ధనం తక్కువ
డబ్బు, సంబంధాలుంటే ఆరోగ్యం తక్కువ !


ఒక్క చెట్టు లక్షల అగ్గిపుల్లలను ఇస్తుంది
ఒక్క అగ్గిపుల్ల అడవినంతా కాల్చేస్తుంది
ఒక్క దురాలోచన మంచినంతా కాల్చేస్తుంది !

జీవిత చరమాంకంలో వెనక్కి చూస్తే..
సంపాదన, కీర్తి ప్రతిష్టలు కనిపించవు
సరిగ్గా జీవించావా లేదా అని ప్రశ్నిస్తుంది !

మధుపాళీ
9949700037

# పక్షుల ఐక్యత

ఒక అడవిలో ఒక పక్షుల గుంపు వుండేది. గంతులు వేస్తూ, కిచ కిచ చప్పుడు చేస్తూ అవి ఎప్పుడు కలిసి ఎగురుతూ ఉండేవి. ఒక రోజు అలాగే కలిసి ఎగురుతుంటే, నేల మీద బోలెడన్ని ధాన్యపు గింజలు కనిపించాయి. పక్షులంతా ధాన్యం తిందామని నేల దిగంగానే ఇద్దరు మనుషులు ఆ పక్షులను వల వేసి పట్టేశారు. పక్షులన్నీ ఎవరికి వారు ఆందోళనగా తగిన బలంతో రెక్కలు కొట్టుకోవడం మొదలెట్టాయి. కానీ వలలోంచి బయట పడలేక పోయాయి. పక్షుల రాజు, "ఇలా కాదు! ఎవరికి వారు రెక్కలు కొట్టుకుంటే లాభం లేదు. అందరం కలిసి, వలను మన పక్షి ముక్కులతో పట్టుకుని, ఒకటే సారి రెక్కలు ఆడిద్దాము. అప్పుడు మనం వలతో సహా ఎగిరిపోవచ్చు." అని ఆదేశించాడు. పక్షులంతా ఐకమత్యం తో రాజు చెప్పినట్టు చేసారు. అనుకున్నట్టే వలతో పాటు ఎగిరిపోయారు. మనుషులు కింద ఆశ్చర్యంతో చూస్తూ ఉండి పోయారు. కాస్సేపటికి తరవడం మొదలెట్టారు కానీ అప్పటికీ పక్షులు చాలా పైకి ఎగిరిపోయాయి. పక్షులకు మిత్రులైన ఎలుకల దగ్గిరికి ఎగురుకుంటూ వెళ్ళి, ఎలుకలను సహాయం



పక్షులకు మిత్రులైన ఎలుకల దగ్గిరికి ఎగురుకుంటూ వెళ్ళి, ఎలుకలను సహాయం కోరాయి. ఎలుకలు చక చక వలను పళ్ళతో కొరికి ముక్కలు ముక్కలు చేసేసాయి. ఇలా పక్షులు అన్నీ ప్రాణాపాయ స్థితి లోంచి బయట పడి పది కాలాల పాటు సంతోషంగా వున్నాయి.

# దక్షిణ భారతంలో నిఫా వైరస్ కలకలం

2018 నుంచి నిఫా వైరస్ వ్యాప్తి పదేపదే అలజడిని రేపుతూ, దేశవాసులను భయ కంపితులను చేస్తున్నది. ఇప్పటి వరకు 24 మంది ప్రాణాలను తీసిన నిఫా వైరస్ విజృంభిస్తే ఏస్థాయిలో ప్రభావాన్నిచూపుతుందే అంచనాలకు అందడం లేదు. ఈ ఏడాది తొలి నిఫా వైరస్ కేసు కోజికోడ్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో 43 ఏండ్ల వ్యక్తికి బయట పడింది. ఈ వైరస్ సోకిన వ్యక్తి 10 జూన్ 2026 రోజున గుర్తించబడి ఐసొలేషన్ వార్డులో వెంటిలేటర్‌పై విషమ పరిస్థితిలో చికిత్స పొందుతున్నాడు. వెంటనే భయ పడాల్సినా పని లేదని వైద్యులు చెప్పినప్పటికీ కరోనా విపత్తు చేదు అనుభవాలు నేటి పౌర సమాజానికి కంటి నిండి కునుకు లేకుండా చేస్తున్నది. "హెనిపావైరస్ నిపాహెన్స్" జాతికి చెందిన నిఫా వైరస్ భారతదేశంతో పాటు మలేషియా, సింగపూర్ రోగుల్లో గుర్తించారు. తొలిసారి నిఫా నది ప్రాంతంలో గుర్తించిన కారణంగా దీనికి నిఫా వైరస్ అనే పేరును నిర్ధారించారు.

**నిఫా వైరస్ సోకిన రోగుల లక్షణాలు :**

ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం, టెరోపోడిడే కుటుంబానికి చెందిన పండ్ల గబ్బిలాలు నిఫా వైరస్‌కు సహజ వాహకాలుగా లేదా అతిథేయ జీవులుగా నిర్ధారించబడ్డాయి. నిఫా వైరస్ సోకిన గబ్బిలాలు, పందులు, పక్షులు, గుర్రాలు, కుక్కలు, పిల్లలు లేదా ఇతర జంతువుల నుండి మానవులకు వ్యాపిస్తున్నది. వైరస్ సోకిన 3-14రోజుల వ్యవధిలో తీవ్రమైన వ్యాధి లక్షణాలు బయట పడతాయి. నేరుగా ఒకరి నుండి మరొకరికి కూడా ఇది వ్యాపించవచ్చని గమనించగలరు. నిఫా వైరస్ సోకిన వ్యక్తులుకు జ్వరం, తలనొప్పి, గందం గోళం, మెదడు వాపు, కండరాల నొప్పులు, వాంతులు, గొంతు నొప్పి, స్పృహలో మార్పులు, ఊపిరితిత్తుల సంబంధ లక్షణాలు (శ్వాస ఇబ్బందులు, దగ్గు) కనుపిస్తాయి. కేరళలో దట్టమైన వృక్ష సంపద ఉన్న ప్రాంతాల్లో ఈ పండ్ల గబ్బిలాలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. గబ్బిలాల శరీర ద్రవాలతో కలుషితమైన ఆహారం తినడం కూడా ఈ సమస్యకు దారి తీస్తున్నట్లు గమనించారు. ప్రస్తుతం కేరళ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రజలను అప్రమత్తం చేస్తున్నది. బాధిత రోగికి దగ్గరి సంబంధం ఉన్న వ్యక్తులను కూడా క్వారంటైన్‌లో ఉంచి పరీక్షలు నిర్వహిస్తున్నారు. చెట్ల నుంచి కోసిన పండ్లను తినే ముందు శుభ్రంగా కడుక్కోవాలి. పక్షులు లేదా జంతువులు కొరికిన పండ్లను తినవద్దని వైద్యులు హెచ్చరికలు చేస్తున్నారు.భోజనం చేసే ముందు చేతులను తరుచుగా శుభ్ర పరుచుకోవడణ మరువరాదు. వ్యాధి సోకిన వ్యక్తులకు 40 - 75 శాతం మరణాల రేటు నమోదు అవడం ఓ ప్రమాదకర అంశంగా చూస్తున్నారు. పచ్చి కర్పూరపు రసం, ఈత కల్లు తాగడం ఉత్తమమని సూచిస్తున్నారు. డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037.

# కింగ్ ఆఫ్ ఫ్రూట్, గోల్డెన్ ఫ్రూట్ నేషనల్ ఫ్రూట్ - మ్యాంగో

వేసవి కాలం రాగానే మార్కెట్లన్నీ మామిడి పండ్ల రాసులతో కళకళలాడుతాయి. మామిడి కేవలం పండు మాత్రమే కాదని, మన సంస్కృతి, చరిత్రలో ఒక అంతర్భాగంగా భావిస్తున్నాం. భారతదేశంలో 5,000 ఏండ్ల క్రితమే మామిడిని సాగు చేయడం ప్రారంభమైంది. హిందూ పురాణాల్లో మామిడి పండ్లు దేవతలతో ముడిపడి ఉన్నాయి. మామిడి ఆకును శుభంగా భావించిన శుభకార్యాల్లో తోరణాలుగా కూడా కట్టడం ఓ పవిత్రత సంప్రదాయంగా కొనసాగుతోంది. నోరూరించే రుచి, అమోఘమైన వాసన, ఆకర్షణీయమైన రంగు, ఆకట్టుకునే రూపం, దృష్ఠటిని దోచుకునేరిమాణం, అద్భుత పోషక విలువలు, అత్యంత ప్రజాదరణ, వేల ఏండ్ల సాంస్కృతిక గుర్తింపు కలిగిన పండ్లు అనేకం ఉన్నప్పటికీ పండ్లన్నింటిలో మామిడి పండ్లకు ప్రత్యేకమైన స్థానం ఇవ్వబడింది.

**జాతీయ ఫలం - కింగ్ ఆఫ్ ఫ్రూట్ :**

ప్రపంచవ్యాప్తంగా మామిడి పండును "కింగ్ ఆఫ్ ఫ్రూట్" లేదా "పండ్లలో రారాజు" అని పిలవడం జరుగుతున్నది. భారత్‌లో "జాతీయ ఫలం" లేదా "నేషనల్ ఫ్రూట్"గా పిలువబడుతోంది. రుచి, సువాసనల ఆధారంగా భారత్‌లో ప్రధానంగా అల్ఫోన్సా, తోతాపురి, బంగినపల్లి, మల్గోవా, దసేరీ లాంటి మామిడి పండ్ల రకాలు ఎంతో ప్రసిద్ధి పొందాయి. ఆసియా దేశాల్లో అధికంగా లభించే పెద్ద ముళ్ల పండు "దూరియన్"ను కూడా ప్రపంచ పండ్ల రాజు అని కొన్ని దేశాలు భావిస్తాయి. ప్రపంచంలో "క్వీన్ ఆఫ్ ఫ్రూట్" లేదా "పండ్లలో రాణి" అనే గుర్తింపును "మాంగోస్టీన్" అనే పండు చేజిక్కించుకుంది.

**మామిడి పండు పోషక విలువలు :**

"మంగీఫెరా ఇండికా" అనబడే శాస్త్రీయ నామం కలిగిన మామిడి పండ్లలో దాదాపు 1,000 రకాలు ఉన్నాయి. అస్సాం, మయాన్మార్ ప్రాంతాల నుంచి ప్రారంభమైన మామిడి పండ్ల ఉనికి నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి అత్యంత ప్రజాదరణ పొందింది. ఫిలిప్పీన్స్‌కు చెందిన "కారాబావో" మామిడి పండ్ల రకం అధిక చక్కెర శాతం, నోటిలో కరిగిపోయే గుజ్జుతో "అత్యంత తియ్యటి మామిడి పండు"గా గిన్నీస్ రికార్డు పొందింది. మామిడి పండ్లలో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఈ, ఖనిజ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణక్రియ మెరుగుపడడం, రోగ నిరోధకశక్తి పెరగడం, చర్మం/జుట్టుకు మేలు కలిగించడం, గుండె ఆరోగ్యానికి తోడ్పడడం, దృష్టిని మెరుగుపరచడం, మెదడు ఆరోగ్యం పెంచడం, శరీరాన్ని నిర్విషీకరణ చేయడం, బరువును తగ్గించడం, వేడి తగ్గించడం లాంటి పలు ప్రయోజనాలు కలిగిన మామిడి పండ్లు మార్కెట్‌లో అత్యధికంగా దాదాపు కిలో ధర రూ: 3 లక్షల వరకు పలుకుతాయి. ప్రతి ఏటా జూలై 22న భారతదేశంలో "జాతీయ మామిడి దినోత్సవం (నేషనల్ మ్యాంగో డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. జీవితం ఒక మామిడి పండు లాంటిది. కొద్దిగా పులుపు, అతి తీపి గుజ్జు కలిగిన మామిడి పండును భారత దేశపు "బంగారు ఫలం (గోల్డెన్ ఫ్రూట్)"గా కీర్తించబడుతోంది.

**మామిడి ఫలం రాజధాని - మలిహాబాద్ నగరం:**


భారత్‌లోనే కాకుండా ప్రపంచంలోనే అతి పెద్ద మామిడి ఉత్పత్తి కేంద్రంగా యూపీలోని లక్నో సమీప నగరం మలిహాబాద్?ను "మామిడి రాజధాని" లేదా "క్యాపిటల్ ఆఫ్ మ్యాంగో"గా పిలుస్తున్నాం. భారత్‌లో సాలీనా దాదాపు 230 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి పండ్ల దిగుబడి నమోదు అవుతున్నది. ప్రపంచం మొత్తం మామిడి పండ్లలో 40 - 45 శాతం వాటా ఒక్క భారతదేశానిదే అని గమనించాలి. మామిడి ఉత్పత్తిలో భారత్ స్థానం సుస్థిరంగా ఉన్నది. మలిహాబాద్? నగరం 'దసేరీ మామిడి' రకాలకు ప్రసిద్ధి. బీహార్‌లో లభించే "మియాజాకి" రకం పండ్లను "సూర్యుని గుడ్డు" అని పిలువబడుతూ అత్యంత ఖరీదైన మామిడి పండ్లుగా పేరుగాంచాయి. భారత్‌లో ప్రసిద్ధ మామిడి రకాల్లో దసేరీ, పాండే బంగనపల్లి, పాండే అల్ఫోన్సో, పాండే కేసరి, పాండే లంగ్రా రకాలు ప్రజాదరణ పొందాయి. భారత్‌లో పండే మామిడి పంటలో దాదాపు 25 శాతం కంటే ఎక్కువ యూపీ నుంచే పండుతున్నాయి. యూపీ, ఏపీ, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలు 67 శాతం పండిస్తూ మామిడి ఉత్పత్తిలో ముందున్నాయి. మామిడి ఉత్పత్తుల్లో పండ్లతో పాటు పచ్చళ్లు, తాంద్ర, పొడి, జామ్, రసం, లస్సీ, క్యాండిల్స్, పల్ప్, ఎండపెట్టిన ఒరుగు ముక్కలు లాంటివి అనేకం మన జీవితాలతో ముడిపడి ఉన్నాయి. మామిడి కాయల ముక్కలను ఉగాది పచ్చడిలో కూడా వినియోగించడం ఆచారంగా వస్తున్నది. మామిడి పండు లేకుండా వేసవిని ఊహించడం కష్టం. మామిడి పండును తినని వారుండరు. మన సంస్కృతి, వారసత్వాలకు ప్రతీకగా నిలిచిన మామిడి పండ్లను ఆస్వాదిస్తూ ఆరోగ్య సౌభాగ్యంతో జీవితాలను సుసంపన్నం చేసుకుందాం. డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037.

# స్వభావానికి తగ్గట్టు వృత్తి

ఒక రోజు అక్బర్ మహారాజు తన సభలో, "మనుషులు వారి స్వభావానికి తగ్గ వృత్తి ఎంచుకుంటారు" అని అన్నారు.అది బీర్బల్ ఒప్పుకో లేదు. మనిషి వృత్తికీ స్వభావానికి సంబంధం ఉండదని ప్రస్తావించాడు. అక్బర్ కి బీర్బల్ అంటే చాలా ఇష్టం. అతని తెలివి తేటలు, మేధస్సు మీద చాలా నమక్కం. కాని, అప్పుడప్పుడు పరీక్షలు పెట్టడం సరదా. అందుకనే మనిషి వృత్తి కి, స్వభావానికి సంబంధం లేదు అని బీర్బల్ అంటే, అక్బర్ వెంటనే ఆ విషయం నిరూపించి చూపించమని బీర్బల్కి పరీక్ష పెట్టారు. "సరే, రేపు ఇద్దరం మారు వేషం వేసుకుని నగర పర్యాటన చేద్దాము, ఈ సత్యానికి నిదర్శనం నేను మీకు రేపు చోపిస్తాను!" అని బీర్బల్ ఒప్పుకున్నాడు. అనుకున్న ప్రకారం మొన్నాడు ఇద్దరూ మారు వేషం వేసుకుని నగర పర్యాటన చేసారు. నగరంలో ఒక మిఠాయిలు అమ్ముకునే వ్యాపారస్తుడు కనిపించాడు. బీర్బల్ చాలా దీనంగా మొహం పెట్టి, మిఠాయిలు అమ్ముకుని అతని దగ్గరకి వెళ్లి, "మేము పోరుగూరినుంచి వస్తున్నా బాటసారులము. దారిలో దొంగలు పడి, ఉన్నదంతా దోచుకున్నారు! ఇప్పుడు చాలా ఆకలి వేస్తోంది, కొంచం సహాయం చేస్తారా? తినడానికి మీ కొట్టు లోంచి ఏమైనా ఇప్పించండి!" అని నాటకం ఆడాడు. మిఠాయి కొట్టులో కూర్చున్న వ్యాపారస్తుడు చీదరించుకుని, "ఛీ! ఛీ! ధందా చేసుకునే టైం లో ఈ గోలేంటి! నిన్ను చూసి కొనే వాళ్ళు కూడా రారు! పో! పో!" అని చికాకుగా ధుత్కరించాడు. బీర్బల్ ఊరుకో కొండా, చాలా ఆకలి వేస్తోంది అని బ్రతిమాలాడు.

మిఠాయి అమ్ముకునే వ్యాపారస్తుడు తన చుట్టూరా తినుభండారాలు పెట్టుకుని కూడా ఏ మాత్రం చలించలేదు. సహాయకుల చేత బీర్బల్ ని మెడ బెట్టి కొట్టు బయటకు గెంటించాడు. బీర్బల్ అక్బర్ మహారాజుతో అలాగే మారువేషంలో అక్కడ నుంచి వెళ్లి పోయాడు. ఒక బండలు కొట్టే మేస్త్రి కనిపించాడు.

అలాగే మారు వేషంలో ఇద్దరూ ఆ బండలు కొట్టే అతని దగ్గరకు వెళ్ళారు. బీర్బల్ మళ్ళీ అదే నాటకం ఆడాడు. "అయ్యా! మేము పోరుగూరినుంచి వస్తున్నా బాటసారులము. దారిలో దొంగలు పడి, ఉన్నదంతా



దోచుకున్నారు! ఇప్పుడు చాలా ఆకలి వేస్తోంది, కొంచం సహాయం చేస్తారా?" అని మేస్త్రికి కూడా అదే కథ చెప్పాడు. ఆ మేస్త్రి వెంటనే, "అయ్యో! అలాగా! నాతొ రండి." అని అతని కుటీరానికి తీసుకుని వెళ్ళాడు. వాళ్లకు కాళ్ళు కడిగి, ఇంట్లోకి తీసుకుని వెళ్లి, ఉన్న కొంచంలోనే భార్యను అతిథులకు తగ్గ భోజనం తయారు చేసి వడ్డించ మన్నాడు.

అతని భార్య కూడా అలాగే అన్నం, కూర, పచ్చడి, పులుసు, తయారు చేసి, రుచికరమైన భోజనం వడ్డించింది. భోజనం అయ్యాక, కొంచం సేపు విశ్రాంతి తీసుకోమని అరుగు మీద మంచాలు నీడలోకి లాగి అక్బర్, బీర్బల్ కి విసినికర్రలు ఇచ్చాడు. ఇలా మర్యాదగా అతిథులు లాగా సత్కరించాడు. సాయంత్రానికి అక్బర్, బీర్బల్ సెలవు తీసుకుంటుంటే, దారిలో తినడానికి కొంత తిను భండారం ఒక మూటలో కట్టి ఇచ్చాడు.

కొంత తిను భండారం ఒక మూటలో కట్టి ఇచ్చాడు. తిరిగి సభకు చేరాకా, బీర్బల్ అక్బర్తో, "ప్రభు! చూసారా! మిఠాయిలు చేసే వృత్తి ఎంచుకున్న వ్యాపారస్తుడికి తీయని స్వభావం లేదు, అలాగే బండలు కొట్టుకునే వృత్తి ఎంచుకున్న మేస్త్రికి సఖ్త హృదయము లేదు! మనిషి వృత్తికి స్వభావానికి సంబంధం సంబంధం ఉండదని మీరు ఇప్పుడు ఒప్పుకుంటారా?" అని అడిగాడు. అక్బర్ చిరు అక్బర్ చిరునవ్వుతో బీర్బల్ చెప్పినది ఒప్పుకున్నారు.

# కట్టెలు కొట్టేవాడి కథ

అనగనగా ఒక కట్టెలుకొట్టే వాడు ఉండేవాడు. అతను చాలా కష్టపడే వాడు. తెల్లారకుండానే అడవిలోకి వెళ్లి, కట్టెలు కొట్టుకుని, ఊరిలో ఆ కట్టెలు అమ్ముకుని జీవితం కొనసాగిస్తూ ఉండేవాడు. అలా ఉండగా ఒక రోజు కాలవ గట్టున చెట్టు నరుకుతుంటే తన గొడ్డలి నీళ్ళల్లో పడి పోయింది. నీళ్ళల్లో చాలా సేపు గొడ్డలిని వెతుక్కున్నాడు. కానీ లాభం లేక పోయింది. ఎక్కడా గొడ్డలి దొరకలేదు. కాలవ గట్టున కూర్చుని, అయ్యో అని బాధ పడుతూ ఎడిచాడు. రెక్క ఆడనిదే డొక్క ఆడాడు, అన్నట్టు, పని చేస్తేనే పూట గడిచే పరిస్థితి. గొడ్డలి లేకపోతే కట్టెలు కొట్ట లేడు. కట్టెలు కొట్టక పోతే, అవి అమ్మ లేడు. అమ్మక పోతే, డబ్బు ఉండదు.డబ్బు లేకపోతే, కుటుంబమంతా పస్తులు ఉండాలి. ఇవన్నీ తలుచుకుని కళ్ళు మూసుకుని గట్టిగా వన దేవతని ప్రార్థించాడు. ఎలాగైనా గొడ్డలి దొరికేలా చూడు తల్లీ, అని మనసారా మొక్కు కున్నాడు. దేవత ప్రత్యక్షం అయ్యింది. విషయం తెలుసుకుని, నదిలోకి దిగి, ఒక బంగారు గొడ్డలి తీసింది. "ఈ గొడ్డలి నీదా?" అని అతన్ని అడిగింది. అతను, "కాదమ్మా, ఇది నాది కాదు" అని చెప్పాడు. దేవత మళ్ళీ నీళ్ళల్లో దిగి, ఒక వెండి గొడ్డలి తీసింది. "ఈ గొడ్డలి నీదా?" "కాదమ్మా, ఇది కూడా నాది కాదు" అని అతను బదులు చెప్పాడు. ఈ సారి దేవత చాలా సేపు నీళ్ళల్లో వెతికింది. వద్దున కట్టెలుకొట్టే వాడు చాలా ఖంగారు పడుతు న్నాడు. తొందరగా దొరికితే బాగుండు అనిమనసులో అనుకుంటూ ఉండగా దేవత ఒక మామూలు ఇనుప గొడ్డలి చూపించి, "ఇది నీదా?" అని అడిగింది. సంతోషంతో అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అమ్మయ్య అనుకుని, "అవునమ్మ! ఇదే నాది!" అని అందుకోవడానికి చేతులు జాపాడు. వన దేవత అతని నిజాయి తీని మెచ్చుకుని, అతని ఇనుప గోడ్డలు ఒకటే కాక, ఆ బంగారం గొడ్డలి, వెండి గొడ్డలీ కూడా అతని చేతుల్లో పెట్టింది. "నీ నిజాయతీ నాకు నచ్చింది, ఇవి కూడా ఈ రోజు నుంచి నీవే!" అని చెప్పింది. కట్టెలు కొట్టే వాడు కళ్ళకి అద్దు కుని మూడు గోడెల్లూ తీసుకు న్నాడు. ఆ రోజు బజారులో ఒక వ్యాపారస్తుడికి వెండి గొడ్డలి, బంగారం గొడ్డలి అమ్మాడు. వచ్చిన సొమ్ముతో కుటుంబ పరిస్థితులు మార్చ్ఫేవాలను కున్నాడు. అవి కొనుక్కున్న షావుకారు,"ఇవి నీకు ఎక్కడివి?"అని ఆశ్చర్యంగా అడిగాడు. కట్టెలు కొట్టేవాడు జరిగిందంతా చెప్పాడు. ఆ షావు కారుకి అత్యాశ కలిగింది. వెంటనే అతను కూడా ఒక గొడ్డలి తీసుకుని వెళ్లి, కాలవలోకి విసిరేసి, వన దేవతని ప్రార్థించాడు. వన దేవత ప్రత్యక్షం అయ్యింది. షావుకారు, "నా గొడ్డలి ఏట్లో పడిపోయింది, కొంచం సహాయం చేయి తల్లీ" అని ప్రాధేయ పడ్డాడు. వన దేవత నీళ్ళల్లో దిగి, ముందర లాగానే ఒక బంగారం గొడ్డలి తీసింది. "ఇది నీదా?" అని అడిగింది. ఆ షావుకారు కళ్ళు తిరిగాయి. అంత బహు మూల్యమైన గొడ్డలి కళ్ళెదురుగా కనిపిస్తుంటే, ఉండ పట్టలేక, "అవు నమ్మ! ఇది నాదే!" అని అబద్ధం చెప్పాడు. వన దేవతకి కోపం వచ్చింది. ' బంగారం గొడ్డలి దొరక లేదు సరికదా, షావుకారుకి కొత్త బంగారం గొడ్డలి దొరక లేదు సరికదా,తెచ్చు కున్న పాతది కూడా ఎక్కడా కనిపించలేదు.

# నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయండి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్‌చెరు, జూన్ 15:** అమీన్‌పూర్, పటాన్‌చెరు సర్కిళ్ల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పటాన్‌చెరులోని తన క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

**పనుల వేగవంతానికి ఆదేశాలు**

రెండు సర్కిళ్ల పరిధిలోని 9 డివిజన్లలో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త కాలనీలలో ప్రారంభించిన పనులను నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించి పనులను పర్యవేక్షించాలని సూచించారు.

**వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తత**

వర్షాకాలం ప్రారంభమైనందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. పారిశుధ్య సిబ్బందిని క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచాలని, చెత్తను ఎప్పటికప్పుడు తరలించి వీధులను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

**అభివృద్ధి పనుల వివరాలు**

స్టేడియంల ఆధునీకరణ: బొల్లారం స్టేడియం, పాటి వివేకానంద స్టేడియంల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.

నిధుల కేటాయింపు: సర్కిళ్ల పరిధిలో చేపట్టబోయే అభివృద్ధి పనుల కోసం రూ. 250 కోట్ల నిధులను కేటాయించాలని ఇప్పటికే కమిషనర్‌ను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రదీప్ కుమార్, జ్యోతి రెడ్డి, డీఈ వెంకటరమణ, ఏఈలు ఫైజాన్, లావణ్య పాల్గొన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయుడు సిరిసిల్ల పూర్ణయ్య గుండె పోటు తో మృతి

**చేగుంట జూన్ 15**



చేగుంట మండలంలోని చందాయిపేట వాస్తవ్యుడు సిరిసిల్ల పూర్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందాయిపేటలో అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా సేవలందించి, ఎంతోమంది విద్యార్థులను గొప్ప వ్యక్తులుగా తీర్చి దిద్దడంలో కీలక పాత్ర వహించిన సిరిసిల్ల పూర్ణయ్య ఆదివారం నాడు గుండె పోటు తో స్వర్గస్తులయ్యారు. వారి మృతి పట్ల చందాయిపేట సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయి బాబా, ఉప సర్పంచ్ పబ్బ నగేష్, డి సి సి మెదక్ కార్యదర్శి బుడ్డ భాగ్య రాజ్,మాజీ సర్పంచులు స్వర్ణలత, లావణ్య గౌడ్,ముత్యాలు, మాజీ ఎంపిటిసి పబ్బ శ్రీనివాస్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోజామిల్, ఉపాధ్యాయ సంఘ నాయకులు చల్లా లక్ష్మణ్, వెంకట్రాంరెడ్డి, చల్లా రామకృష్ణ, సిద్ధిరాములు, ఆకుల సుజాత,వెంకట్ రెడ్డి పూర్వ ఉపాధ్యాయులు రమేష్ గౌడ్, రాజేశ్వర్, వీరయ్య, పూర్వ విద్యార్థులు నిరుడి కిష్టయ్య, సుదర్శన్, శోభన్, మచ్చ శ్రీనివాస్, సలీం, సహదేవ్, ఆది సురేందర్, జయ రాములు గౌడ్, శంకర్ గౌడ్, వెంకటేష్, బుడ్డ ప్రదీప్ సిరిసిల్ల పూర్ణయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# బీఆర్ఎస్‌లో చేరిన నల్లవల్లి కాంగ్రెస్ ఎన్ఎంఆర్ టీమ్ సభ్యులు






**గుమ్మడిదల, జూన్ 15:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంఆర్ టీమ్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.గుమ్మడిదల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ పోచయ్య, గ్రామ అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో వీరు పార్టీలో చేరగా, ఆదర్శ్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలో మధు, హర్ష, అనిల్ కుమార్, అరుణ్ తేజ, సాయి, శ్రీకాంత్ , శ్రీను, హరీష్, నరేష్, సాజిద్ ఖాన్ తదితరులు ఉన్నా రు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

# కోవిడ్-19 ముందస్తు అంచనా నమూనాలపై పరిశోధనకు పీహెచ్.డీ.


**పటాన్ చెరు, జూన్ 15,**




హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి బందు ఉప్పలయ్య డాక్టరేట్ పట్టాకు అర్హత సాధించారు. 'కోవిడ్-19 వ్యాప్తి గతిశీలత అంచనా: వివిధ దేశాలలో కేసుల సరళి, మరణాల కోసం హైబ్రిడ్ గణాంక-యంత్ర అభ్యాస విధానాల' అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను ఈ గౌరవం లభించింది. ఈ పరిశోధనకు మార్గదర్శకత్వం వహించిన గీతం గణాంక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి సోమవారం వివరాలు వెల్లడించారు. ప్రొఫెసర్ రాధిక మామిడి ఈ సిద్ధాంత వ్యాసాన్ని మూల్యాంకనం చేసి, మౌఖిక పరీక్షకు బాహ్య పరీక్షకురాలిగా వ్యవహరించారు.

పరిశోధన ప్రత్యేకతలు:ఈ డాక్టరల్ పరిశోధన, వివిధ దేశాలలో కోవిడ్-19 కేసుల ధోరణులు, మరణాల అంచనాను మెరుగుపరచడానికి, గణాంక సాంకేతికతలను డీప్ లెర్నింగ్ పద్ధతులతో అనుసంధానించి అధునాతన ముందస్తు అంచనా నమూనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించింది. ఈ అధ్యయనంలో భాగంగా, టగుచి పద్ధతిని ఉపయోగించి ఆప్టిమైజ్ చేసిన వివిధ గణాంక విధానాలను, లాంగ్ షార్ట్-టర్మ్ మెమరీ నెట్‌వర్కులతో కలిపి వినూత్న హైబ్రిడ్ నమూనాలను రూపొందించారు.భారతదేశం, అమెరికా, ఫ్రాన్స్ నుంచి సేకరించిన సమాచారంతో చేసిన విశ్లేషణలో, టెంపోరల్ కన్వల్యూషనల్ నెట్‌వర్క్ (టీసీఎన్) మోడల్ అత్యధిక కచ్చితత్వాన్ని సాధించిందని, సాంప్రదాయ నమూనాల కంటే మెరుగైన పనితీరును కనబరిచిందని తేలింది. ఈ పరిశోధన అంటువ్యాధుల అంచనా కోసం ఒక పటిష్టమైన చట్రాన్ని అందిస్తోంది. ప్రజారోగ్యం, పర్యావరణ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం వంటి రంగాలలో సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి ఈ అంచనా నమూనాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.బందు ఉప్పలయ్య పీహెచ్.డీ. సాధించడం పట్ల గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం. రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్, అధ్యాపకులు మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌కు వినతిపత్రం అందించిన మాజీ కౌన్సిలర్ బిజిలి రాజు








**అమీన్‌పూర్, జూన్ 15:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని మారుతి హిల్స్ కాలనీ, బండంకొమ్ము ప్రాంతంలో డ్రైనేజీ సమస్య తీవ్రరూపం దాల్చింది. గత నాలుగు రోజులుగా డ్రైనేజీ పొంగిపొర్లుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ బిజిలి రాజు ఆధ్వర్యంలో స్థానిక కాలనీవాసులు అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

**ప్రజల ఇబ్బందులను డిప్యూటీ కమిషనర్ దృష్టికి తెచ్చిన బిజిలి రాజు:**

ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బిజిలి రాజు మాట్లాడుతూ, కాలనీలో నెలకొన్న దుర్భర పరిస్థితులను డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు:గత నాలుగు రోజులుగా మురుగునీరు రోడ్లపై నిలిచిపోవడంతో కాలనీలో తీవ్రమైన దుర్వాసన వస్తోందని, ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.లింగంపల్లి నుండి అమీన్‌పూర్ వెళ్లే ప్రధాన రహదారిపై మురుగునీరు ప్రవహిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పాఠశాలకు వెళ్లే చిన్న పిల్లలు, వృద్ధులు అపరిశుభ్రమైన నీటి గుండా వెళ్లాల్సి రావడం వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.స్థానిక వ్యాపార సంస్థల ముందు నీరు నిలవడంతో వ్యాపారం దెబ్బతింటోందని, స్థానికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని బిజిలి రాజు పేర్కొన్నారు.

పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్:వినతిపత్రం స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, స్థానికుల సమస్యపై సానుకూలంగా స్పందించారు. డ్రైనేజీ సమస్యను వెంటనే పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటానని బిజిలి రాజుకు మరియు స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, బాధితులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణం పై కలెక్టర్ కు ఫిర్యాదు



**పాపన్నపేట,జూన్,15,** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు నిలిచి పోయాయాని జిల్లా కలెక్టర్ కు ఓ మహిళా లబ్ధిదారురాలు ఫిర్యాదు చేసింది. కుర్తివాడ గ్రామానికి చెందిన ఆర్.సంధ్య నవీన్ సోమవారం జిల్లా ప్రజావాణిలో కలెక్టర్ ప్రతిమాసింగ్ కు ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీధర్,కాంట్రాక్టర్ నిర్మాణ పనులు ముందుకు వెళ్లకుండా చేస్తున్నారని ఆమె ఆరోపించింది. విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,భారాస నాయకులు ఉన్నారు.

# కుర్తివాడలో ఇసుక నిల్వలు గుర్తింపు





**పాపన్నపేట,జూన్,15** అనుమతి లేని సుమారు 50 నుండి 60 ట్రాక్టర్ల ఇసుక కుప్పలను గుర్తించినట్లు తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. సోమవారం కుర్తివాడ గ్రామ మంజీరా నది శివారు సమీపంలో భారీ ఇసుక నిల్వలను గుర్తించి రెవెన్యూ,పోలీస్ సిబ్బంది గుర్తించి సీజ్ చేశారు. కాగా ఇటీవల 13 రోజుల క్రితం ఇదే ప్రాంతంలో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లనుసైతం ఠాణాకు తరలించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : యామ దయాకర్



**నల్లగొండ, జూన్ 15 :** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, అందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించి విరివిగా మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని నల్లగొండ నగర 48వ డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకుడు యామ దయాకర్ అన్నారు. సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా క్లీన్ హోమ్ గ్రీన్ హోమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 48వ డివిజన్ ను పరిశుభ్రమైన డివిజన్ గా, ప్లాస్టిక్ రహిత డివిజన్ గా హరితమైన ఆహ్లాదకరమైన డివిజన్ గా మార్చాలని, దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని డివిజన్ ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంచాలపు శ్రీనివాస్, దాసరి వెంకట్, జీనుగుల శివ, తోట భగత్, గడగోజు విజయ్, చిన్నబోయిన గణేష్, మిరియాల శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.


KRUSHI HIGH SCHOOL
NURSERY to X CLASS
SURARAM : 9581370 111 / 222/ 333/444/555/666
KRUSHI GROUP OF SCHOOLS
Hearty Congratulations to SSC Toppers 2025-2026
G. SRISUCHI PRIYA
578/600
MD. SUMER BABA
575/600
G. DURGA BHAVANI
569/600
N. JAHNAVI 568/600
A. AKHILA 566/600
Y. SHANMUKHA SIVA SAI 565/600
R. ROHINI 563/600
B. SOWMYA 563/600
A. CHARAN 561/600
P. VISHNU TEJA 561/600
B. MANASWINI 558/600
APURVA N 557/600
A. HINDU 555/600
M. JYOTHI PRAKASH 552/600
K. KEERTHANA 552/600
SK. JASEENA SADIYA 552/600
SUBJECT WISE TOP MARKS
TELUGU 100
HINDI 98
ENGLISH 99
MATHS 98
SCIENCE 98
SOCIAL 100
550 కి పైగా మార్కులు సాధించిన వారు | 16 మంది విద్యార్థులు
500 కి పైగా మార్కులు సాధించిన వారు | 56 మంది విద్యార్థులు
ADMISSIONS ARE IN PROGRESS 2026-2027
Transport Facility Available
KRUSHI HIGH SCHOOL
Visit
Discuss
Decide

## వెంకటేశ్, కళ్యాణ్ రామ్ కాంబో

### మరో సినిమా ప్లాన్ చేస్తున్న అనిల్ రావిపూడి

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మరో భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సీజన్‌లో ఆయన సినిమాలకు ప్రత్యేక క్రేజ్ ఏర్పడింది. 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి వరుస విజయాల తర్వాత అనిల్ రావిపూడి ఇప్పుడు విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్‌లతో కలిసి ఓ క్రేజీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే వెంకటేష్‌తో 'ఎఫ్2', 'ఎఫ్3' వంటి విజయవంతమైన చిత్రాలు అందించిన అనిల్, కళ్యాణ్ రామ్‌తో తన తొలి చిత్రం 'పటాస్' ద్వారా సూపర్ హిట్ అందుకున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరు హీరోలను ఒకే సినిమాలో చూపించబోతుండటంతో ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ప్రీ-ప్రొడక్షన్ పనులు కూడా దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయని సమాచారం. పూర్తి స్థాయి యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా టైటిల్‌కు సంబంధించి ఆసక్తికరమైన ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పండుగ వాతావరణం, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీకి సరిపోయేలా ఈ చిత్రానికి 'సంక్రాంతి సరుకు' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ టైటిల్ మాస్, ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉంటే, ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'సింగ్ గీతం' గోల్డెన్ బ్లాక్‌బస్టర్ ఈవెంట్‌లో అనిల్ రావిపూడి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్‌గా మారాయి. ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన ఈ చిత్ర విజయోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, నిర్మాత నాగ్ అశ్విన్‌పై ప్రశంసలు కురిపించారు. సాధారణంగా మేము ట్రైలర్లు, ప్రమోషన్లతో సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి చాలా కష్టపడతాం. కానీ నాగ్ అశ్విన్ మాత్రం ట్రైలర్ లేకుండానే సినిమాను విడుదల చేసి విజయం సాధించారు. ఆ ఫార్ములా నాకు బాగా నచ్చింది. ఇకపై నా సినిమాలకు కూడా ట్రైలర్లు కట్ చేయను అంటూ సరదాగా వ్యాఖ్యానించారు.




## కరుప్ప విజయంతో మరింత బిజీగా త్రిష

### రెమ్యునరేషన్ కూడా పెంచినట్లు టాక్

సౌత్ సినీ ఇండస్ట్రీలో రెండు దశాబ్దాలకు పైగా తన స్టార్‌డమ్‌ను నిలబెట్టుకున్న హీరోయిన్ త్రిష మరోసారి వార్తల్లో నిలిచారు. ప్రస్తుతం ఆమె రెమ్యూనరేషన్‌కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వరుస విజయాలతో కెరీర్‌లో మళ్లీ బిజీ అయిన త్రిష, కొత్త సినిమాల కోసం తన పారితోషికాన్ని పెంచినట్లు సినీవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. త్రిష కెరీర్‌ను పరిశీలిస్తే ఎన్నో విజయాలతో పాటు కొన్ని పరాజయాలు కూడా ఎదురయ్యాయి. అయితే ప్రతిసారి చిన్న విరామం తర్వాత ఆమె మరింత బలంగా తిరిగి వచ్చి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇదే కారణంగా ఆమెను సౌత్ ఇండస్ట్రీలో అత్యంత నిలకడైన హీరోయిన్లలో ఒకరిగా భావిస్తారు. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాలు సాధించకపోయినా, తాజాగా కరుప్పు వంటి భారీ హిట్‌తో త్రిష మార్కెట్ మళ్లీ ఊపందుకుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆమె కెరీర్‌లో మరో గోల్డెన్ ఫేజ్ నడుస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పెద్ద హీరోల సరసన అవకాశాలు రావడం, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పెరగడం, ప్రేక్షకుల్లో ఇప్పటికీ మంచి ఆదరణ ఉండటం ఆమె క్రేజ్‌కు ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. యువ హీరోయిన్ల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, తన అనుభవం, నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో త్రిష ప్రత్యేక స్థానాన్ని కొనసాగిస్తున్నారు. అందుకే నిర్మాతలు ఇప్పటికీ ఆమెను తమ ప్రాజెక్టుల్లో భాగం చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని సమాచారం. ఇటీవల విడుదలైన కరుప్పు చిత్రం విజయంతో త్రిషకు కొత్త అవకాశాలు మరింత పెరిగినట్లు టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి రూపొందే ద్విభాషా చిత్రాల కోసం ఆమెను సంప్రదిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే త్రిష తన రెమ్యూనరేషన్‌ను కూడా పెంచినట్లు వార్తలు వెలువడుతున్నాయి. మరోవైపు త్రిష చేతిలో ఇప్పటికే పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగు, తమిళంతో పాటు ఇతర దక్షిణాది భాషల నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయి.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విజయ్-రష్మిక..


### విద్యార్థులకు అండగా కొత్త దంపతులు

స్టార్ దంపతులు విజయ్ దేవరకొండ, రష్మిక మందణ్ణ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. తాము ప్రకటించినట్టుగానే సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విజయ్ తండ్రి జన్మించిన తెలంగాణలోని అచ్చంపేట మండలంలోని 9, 10వ తరగతి విద్యార్థులకు అండగా నిలుస్తున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని విజయ్ దేవరకొండ స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

ఈ మేరకు విజయ్ తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. "మా నాన్న పుట్టిన చిన్న పల్లె తుమ్మనపేటకు బయలుదేరాం. ఈ ఏడాది ఫిబ్రవరిలో నేను, రష్మిక మా ఒక చిన్న కలను ప్రకటించాం. అచ్చంపేట మండలంలోని 9, 10 తరగతుల విద్యార్థులను ప్రోత్సహించాలన్నదే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. విజయ్ పోస్ట్‌ను రష్మిక రీషేర్ చేస్తూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉదయ్‌పూర్‌లో వివాహ బంధంతో ఒక్కటైన ఈ జంట, 'దేవరకొండ ఫౌండేషన్' ద్వారా తుమ్మనపేటలోని 44 ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వ తరగతి చదివే విద్యార్థులకు విద్యా సహాయం అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఫీజులు చెల్లించడం, వారికి అవసరమైన నోట్‌బుక్స్, ఇతర స్టడీ మెటీరియల్‌ను అందించనున్నారు. తద్వారా తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు ఆర్థిక కారణాలతో చదువు మధ్యలో ఆగిపోకుండా చూడాలన్నది వీరి సంకల్పం.

ఇక సినిమాల విషయానికొస్తే, వివాహం తర్వాత విజయ్, రష్మిక తొలిసారిగా 'రణబాలి' అనే పీరియడ్ డ్రామా చిత్రంలో కలిసి నటిస్తున్నారు. గతంలో 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించిన ఈ జంటకు, 'రణబాలి' మూడో చిత్రం కానుంది. 1850ల నాటి చారిత్రక వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. చరిత్ర పుస్తకాల్లో నమోదుకాని, బ్రిటిష్ వారు తప్పుగా ప్రచారం చేసిన కొన్ని కీలక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం కథ సాగుతుందని సమాచారం.



## కర్నూలులో నాగబంధం యూనిట్ సందడి





కర్నూలు నగరంలో నాగబంధం చిత్ర బృందం సందడి చేసింది. కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద అనంత పద్మనాభ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి ఈ సినిమా ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హీరో విరాట్ కర్ణ, హీరోయిన్ నభా నటేష్, కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు పాల్గొన్నారు. సినిమా ప్రమోషన్‌ను కర్నూలు నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందని సినీనటులు తెలిపారు. యువతకు పురాణ కథలు, దేవాలయాల గురించి సినిమాలో చూపించామన్నారు. జులై 3వ తేదీన ఈ చిత్రం విడుదలవుతుందని, అందరూ ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా కొండారెడ్డి బురుజు వద్ద హీరోయిన్ డ్యాన్స్‌తో సందడి చేశారు.

## సల్మాన్‌తో రాజ్ నిడుమోరు చిత్రం



'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' వంటి సూపర్ హిట్ సిరీస్‌లకు దర్శకత్వం వహించిన రాజ్ నిడిమోరు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ సినిమాకు సిద్ధమవుతున్నారు. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో రాజ్ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. 'ఒక హాలీవుడ్ సినిమా స్క్రిప్ట్ ఇప్పుడే మొదలైంది, అది ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉంది. మరో సిరీస్ కూడా అభివృద్ధి దశలో ఉంది. మా హిందీ సినిమా నిర్మాణం త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను దృష్టిలోపెట్టుకొని, భారీ బడ్జెట్‌తో ఈ సూపర్ సినిమా రూపొందిస్తున్నారు. అక్టోబర్‌లో ఈ షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తారని సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా స్పష్టత రాలేదు.

గతంలోనూ ఈ సినిమా గురించి వార్తలు ప్రచారమయ్యాయి. ఈ చిత్రంలో రాజ్ భార్య సమంత హీరోయిన్‌గా నటించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే, వాటిని రాజ్ సన్నిహిత వర్గాలు కొట్టిపారేశాయి. ఇక, సల్మాన్ ప్రస్తుతం దర్శకుడు వంశీ పైడిపల్లి, నిర్మాత దిల్‌రాజు కాంబినేషన్‌లో వస్తున్న మూవీలో షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.



## ప్రాణం పోతున్నట్టు ఉంది..

### ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న మృణాల్!

సినీ సెలబ్రిటీలు నిత్యం షూటింగ్ లతో బిజీగా గడిపేస్తూ తల మునకలవుతున్న విషయం అందరికీ తెలిసిందే. అందుకే తమ సినిమాల షూటింగ్స్ నుండి కాస్త విరామం దొరికిందంటే చాలు తమకు ఇష్టమైన ప్రదేశానికి వెళ్ళిపోయి ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే ఒక హీరోయిన్ కొంతకాలం అక్కడే గడిపింది. తన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంది. ఇప్పుడు ఆ సిటీ నుంచి వదిలి వస్తుంటే నా ప్రాణం పోతున్నట్టు ఉంది అంటూ ఎమోషనల్ అయ్యింది. ఆమె ఎవరో కాదు సీతామహాలక్ష్మి అలియాస్ మృణాల్ ఠాకూర్ఇటీవల వరుణ్ ధావన్ , పూజా హెగ్డే లతో కలిసి నటించిన హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది మృణాల్ ఠాకూర్ . ఇన్ని రోజులు ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా బిజీగా మారిన ఈమె.. కొన్ని రోజుల క్రితం చికాగోకి వెళ్ళింది. అక్కడ కూడా సందడి చేసింది. ఎంతో ఎంజాయ్ చేసింది. విదేశీ వీధిలో చిట్టి పొట్టి బట్టలతో గ్లామర్ లుక్కులో కనిపించి ప్రేక్షకులను, నెటిజన్లను ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు అక్కడినుంచి ఇండియాకి వస్తున్న నేపథ్యంలో అక్కడ ఎంజాయ్ చేసిన మధుర జ్ఞాపకాలను ఫోటోల రూపంలో బంధించి ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేసింది ఈ ముద్దుగుమ్మ.బ్యాగులు మొత్తం సర్దేశాను.. ఇక ఈ సిటీని వదిలే సమయం వచ్చింది. నిజం చెప్పాలంటే ప్రాణం పోతున్నట్టు ఉంది అంటూ ఏడుస్తున్న ఎమోజిని షేర్ చేసింది. ప్రస్తుతం ఇంస్టాగ్రామ్ వేదికగా వైరల్ అవుతున్న ఫోటోలు పంచుకున్న క్యాప్షన్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఆ సిటీ మీకు అంత నచ్చిందా అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి అయితే మృణాల్ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇక ఇందులో ఈమె గ్లామర్ లుక్ తో ప్రేక్షకులను కట్టిపడేసింది. గ్లామర్ లుక్కులో విదేశీ వీధుల్లో తిరుగుతూ తెగ సందడి చేసింది. తనకు నచ్చిన ఫుడ్ తీసుకుంది. ఏది ఏమైనా మనకు నచ్చిన ప్రదేశాన్ని వదిలి వెళ్లాల్సి వస్తే ఎంత బాధ ఉంటుందో ప్రస్తుతం మృణాల్ కూడా అంతే బాధ అనుభవిస్తుంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajjularamaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com